prajathapana.com

News that matters



సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద

సంపుటి :01 సంచిక: 94 శుక్రవారం 26 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-

# పరస్పర సహకారానికి సిద్ధం

విద్యార్థుల మార్పిడి, వైద్య పరిశోధనలో భాగస్వామ్యం

ఎంవోయూలు సిద్ధం చేసుకుందాం

మేధోసంపత్తి తెలుగువారి సొంతం

భారత్‌లో జర్మన్ కాన్సుల్ జనరల్ మైకేలా కుచ్లర్

మెడ్‌టెక్ జోన్‌లో పెట్టుబడులు పెట్టండి

జర్మన్ కంపెనీలకు అన్ని విధాలుగా సహకరిస్తాం

వీసా గడువు కనీసం నాలుగేళ్లు ఉండేలా చూడండి

ఏజెన్సీలకు అధికారిక గుర్తింపు ఉండేలా చర్యలు తీసుకోండి

జగనన్నగొప్ప సంస్కరణల ఫలితంగానే ఏపీలో అద్భుతాలు

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

జర్మన్ కాన్సుల్ జనరల్ మైకేలా కుచ్లర్‌తో మంత్రి

02



# తగ్గనున్న ఎండలు



**హైదరాబాద్ :**

వేసవి తాపంతో అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు భారత వాతావరణ విభాగం శుభవార్త చెప్పింది. దేశంలో హీట్ వేవ్ ముగిసిందని, ఇక ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని ఐఎండీ వెల్లడించింది. అతి కొద్ది ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని చెప్పింది. ఉత్తర - దక్షిణ ద్రోణి పశ్చిమ మధ్య ప్రదేశ్ నుండి విదర్భ, ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక మీదగా దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. అంతేకాక, ఈరోజు క్రింది స్థాయిలోని గాలులు పశ్చిమ, నైరుతి దిశల నుండి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని చెప్పారు. దీంతో

02



## 2025 నాటికి 6 జీ టెక్నాలజీ

**ముంబై :**

దేశంలో ఇప్పటికే పలు చోట్ల 5జీ టెక్నాలజీని ప్రారంభించారు. అయితే 5జీ టెక్నాలజీ ఇంకా దేశం మొత్తం విస్తరించక ముందే కేంద్ర రైల్వే, సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక 6జీ టెక్నాలజీపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ ఇంజనీర్లు 6జీ టెక్నాలజీ పేటెంట్లు పొందుతున్నారని.. ఇప్పటికే వాటి సంఖ్య 100కు చేరుకుందని తెలిపారు. ప్రధాని మోదీ దార్శనికత గురించి మాట్లాడిన ఆయన 5జీ సాంకేతికత విషయంలో ప్రపంచంతో పాటు ఇండియా వేదిక పంచుకుంటుందని పేర్కొన్నారు. అలాగే 6జీ సాంకేతికతను దేశం ముందుకు నడిపించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇండియా సాంకేతిక ఎగుమతిదారుగా మారుతోందని.. తనకు అడిషనల్ సెక్రటరీ ఫోన్ చేసి ఇండియాకు చెందిన 4జీ, 5జీ టెక్నాలజీని అమెరికా వాడుకోవాలని అనుకుంటుందని చెప్పినట్లు పేర్కొన్నారు. డెహ్రాడూన్‌లోని 2,00,000 వ 5జీ సైట్, చర్ధమ్ ఫైబర్ కనెక్టివిటీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు

02

# తెలంగాణ ఎంసెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి

### ఇంజనీరింగ్‌లో 80 శాతం ,అగ్రికల్చర్, ఫార్మాలో 86 శాతం ఉత్తీర్ణత

**హైదరాబాద్ :**

తెలంగాణ ఎంసెట్ ఫలితాలను మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశారు. ఇంజినీరింగ్‌లో 80 శాతం ఉత్తీర్ణత, అగ్రికల్చర్, ఫార్మాలో 86 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ ఎంసెట్‌లో సైతం బాలికలదే పై చేయి. ఇంజినీరింగ్‌లో 79 శాతం మంది అబ్బాయిలు, 85 శాతం మంది అమ్మయిలు క్వాలిఫై అయ్యారు. ఇంజినీరింగ్‌లో అనిరుధ్ అనే విద్యార్థికి మొదటి ర్యాంకు లభించింది. వెంకట మణిందర్ రెడ్డికి సెకండ్ ర్యాంకు లభించింది.కాగా ఈ నెల 10, 11 తేదీల్లో ఎం సెట్ అగ్రికల్చర్ అండ్ మెడికల్ స్ట్రీమ్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. 12 నుంచి 15 వరకు ఆరు విడుతల్లో ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు జరిగాయి. ఇంజినీరింగ్ పరీక్షకు లక్షా 95 వేల 275 మంది విద్యార్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్ పరీక్షను లక్షా 6 వేల మంది విద్యార్థులు రాశారు. ఇటీవల ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లను విడుదల చేసి అభ్యంతరాలను అధికారులు స్వీకరించారు. కాగా.. ఎంసెట్ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను



02



## దశాబ్ది ఉత్సవాలతో ఘన కీర్తి రావాలి

**హైదరాబాద్,:**

ఆరు దశాబ్దాల పాటు కొనసాగిన పోరాటాలు, త్యాగాల ఫలితంగా పార్లమెంట్ ప్రజాస్వామ్య పంథాలో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో..

02

# బ్యాంకులలో నోట్ల కొరత

**న్యూఢిల్లీ :**

బ్యాంకులకు కరెన్సీ కష్టాలు వచ్చిపడ్డాయి. రూ.2000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) చలామణి నుంచి ఉపసంహరిస్తున్న నేపథ్యంలో వాటిని మార్చి ఇచ్చేందుకు ఆయా బ్యాంకు శాఖల్లో నోట్ల కొరత ఏర్పడుతున్నది. పెద్ద ఎత్తున జనాలు బ్యాంకులకు వస్తుండటంతో నగదు లేక నోట్ల మార్పిడి ప్రక్రియను బుధవారం తాత్కాలికంగా ఆపేశారు బ్యాంకర్లు. మంగళవారం నుంచే రూ.2000 నోట్ల మార్పిడి మొదలవగా, రెండో రోజే బ్యాంకులకు కరెన్సీ కష్టాలు రావడం ఇప్పుడు ఒకింత



ఆందోళనకరంగా మారింది. రూ.500, రూ.200, రూ.100 నోట్లు సరిపడా బ్యాంకు శాఖల్లో ఉండటం లేదని చెప్తున్నారు. దీంతో చేసేదేమీ లేక బ్యాంకర్లు చేతులెత్తేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఫలితంగా నోట్ల మార్పిడి

02

## మహానాడుకు టీడీపీ శ్రేణులకు చంద్రబాబు సాదరస్వాగతం..

**హైదరాబాద్:**

27, 28 తేదీల్లో రాజమహేంద్రవరం వేదికగా తలపెట్టిన మహానాడు-2023కు సర్వంసిద్ధమైంది. ఈ మేరకు 'మహానాడు పార్టీ ప్రతినిధుల సభకు ఆహ్వానము' పేరిట పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆహ్వానాలు పంపిస్తున్నారు. తన డిజిటల్ సైన్‌తో ఉన్న ఆహ్వాన పత్రికలతో పార్టీ కేడర్‌ను ఆహ్వానిస్తున్నారు. అమరావతి/రాజమహేంద్రవరం: ఎన్నికలకు సరిగ్గా ఏడాది ముందు కదనోత్సాహంతో 'మహానాడు 2023'కు తెలుగుదేశం పార్టీ (సిద్ధమైంది. రాజమహేంద్ర వరం సమీపంలోని వేమగిరిలో

02



# పరస్పర సహకారానికి సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని భారత్‌లో జర్మన్ కాన్సుల్ జనరల్ మైకేలా కుచ్లర్ తెలిపారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ టవర్స్ లో ఉన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో గురువవారం జర్మన్ కాన్సుల్ జనరల్ మైకేలా కుచ్లర్ తో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాన్సుల్ జనరల్ కుచ్లర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థుల పరస్పర మార్పిడి, వైద్య పరిశోధనలో పరస్పర సహకారానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఆ మేరకు ఎంవోయూలు కుదుర్చుకుందామని ప్రతిపాదించారు. భారతీయులు, ముఖ్యమంగా తెలుగువారి మేధాశక్తిపై తమకు ఎంతో నమ్మకం ఉందని చెప్పారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఉన్న అవకాశాలను తమతో చర్చిస్తే.. ఆ మేరకు కలిసి ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. కోవిడ్ సమయంలో భారతదేశం అందించిన తోడ్పాటుకు జర్మనీ ఎప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు. యాంటీబయాటిక్, సర్జికల్ వస్తువులను ఆ సమయంలో భారతదేశం నుంచి తొలిసారి దిగుమతి చేసుకున్నామని, ఇప్పటికీ ఈ దిగుమతులు కొనసాగుతున్నాయని వివరించారు. యోగా, ఆయుర్వేదం లాంటి సాంస్కృతిక వైద్య విధానాలను తమ దేశంలోనూ అమలు జరిపేలా, మా వైద్య విధానాలను ఇక్కడ అందుబాటులోకి తీసుకొచ్చేలా అవగాహన ఒప్పందం కుదర్చుకునేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. పెట్టుబడులు పెట్టండితమ రాష్ట్రంలోని విశాఖపట్టణంలో అద్భుతమైన వనరులతో మెడ్‌టెక్ జోన్ ఉందని, జర్మన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెడితే ఇరుదేశాలకు మేలు చేకూరుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. వైద్య పరికరాల తయారీలో మెడ్ టెక్ జోన్ ముదువరుసలో ఉందని తెలిపారు. తమ రాష్ట్రంలోని నర్సింగ్ విద్యార్థులు వృత్తి నిర్వహణ కోసం జర్మనీ వెళ్లేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని, ఆ మేరకు వారికి కళాశాలల్లో జర్మన్ లాంగ్వేజ్ కోచింగ్ ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ విషయంలో జర్మనీ దేశ సహకారం కావాలని కోరారు. నర్సింగ్ విద్యార్థులు జర్మనీ వెళ్లాలంటే రెండేళ్ల కాలపరిమితి ఉన్న వీసాలను మాత్రమే జారీ చేస్తున్నారని, ఇది చాలా తక్కువ సమయం అని చెప్పారు. కనీసం నాలుగేళ్ల కాలపరిమితి ఉన్న వీసాలను జారీ చేస్తే తమ విద్యార్థులకు మేలు చేకూరుతుందని వెల్లడించారు. తమ విద్యార్థులు ఏజెన్సీల ఆధారంగా జర్మనీ వస్తున్నారని, అలాంటి ఏజెన్సీలకు జర్మనీ దేశం నుంచి అధికారిక గుర్తింపు ఉండేలా చూస్తే.. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని కోరారు.వైద్య పరిశోధనపై దృష్టితమ రాష్ట్రంలో వైద్య పరిశోధనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని ఇప్పటికే డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీలో వైద్య పరిశోధనకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మంత్రి వివరించారు. జర్మనీ దేశ సాంకేతిక సహకారం కూడా తోడైతే వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. జర్మనీలో వైద్య రంగంలో మానవ వనరుల కొరత ఉందని, దాన్ని అధిగమించేందుకు భారత్ సహకారం తీసుకుంటామని జర్మన్ కాన్సుల్ జనరల్ కుచ్లర్ మంత్రి విడదల రజినితో అన్నారు.సంస్కరణలతో అద్భుత ఫలితాలుఆంధ్రప్రదేశ్ లో ఒక్కసారిగా అక్షరాస్యత పెరిగినట్లుగా తాము గుర్తించామని, ఇదెలా సాధ్యమైందని మంత్రిని కాన్సుల్ జనరల్ కుచ్లర్ అడిగారు. మంత్రి మాట్లాడుతూ విద్యా రంగంలో తమ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని, ఆ ఫలితంగానే అక్షరాస్యత అనూహ్యంగా పెరిగిందని మంత్రి తెలిపారు. నాడు- నేడు కింద పాఠశాలల్లో వసతులను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దడం, అమ్మ ఒడి పథకం, గోరుముద్ద, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన... లాంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా చదువును పేదలకు తమ ప్రభుత్వం అత్యంత చేరువ చేసిందని, బడికి పంపే తల్లిదండ్రులకు ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నామని వివరించారు. వైద్య ఆరోగ్య రంగంలోనూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గొప్ప గొప్ప సంస్కరణలను జగనన్న తీసుకొచ్చారని మంత్రి వివరించారు. ప్రతి గ్రామానికి హెల్త్ సెంటర్‌ను ఏర్పాటుచేశామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకొచ్చి ఇంటింటికీ ప్రభుత్వ వైద్యం అందేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కొత్తగా ఏర్పాటుచేస్తున్నామన్నారు. వైద్య వసతులు అమాంతలం పెంచుతున్నామన్నారు. అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా రూ.16వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తున్న గొప్ప ముఖ్యమంత్రి జగనన్న అని వివరించారు. ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ ప్రోగ్రాం తమ రాష్ట్రంలో అమలవుతున్నదని చెప్పారు. జర్మనీలో వైద్య సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో పదివేల మంది నర్సులను జర్మనీకి సేవలు అందించేందుకు పంపాలన్నా తమ వద్ద సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అవసరమైన సహకారం అందిస్తే చాలని వెల్లడించారు. భేటీలో వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఏపీవీవీపీ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎంఈ డాక్టర్ నర్సింహం, జర్మన్ రాయబార కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తగ్గనున్న ఎండలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ రోజు, రేపు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి పొడి వాతావరణం నెలకొనే అవకాశం ఉంది.రాగల 3 రోజులు ఉత్తర తెలంగాణ జిల్లాలలో గరిష్ట (పగటి) ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుండి 43 డిగ్రీల వరకు నమోదు అయ్యే అవకాశం ఉంది. హైదరాబాద్ మరియు చుట్టూ ప్రక్కల జిల్లాలలో పగటి ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల నుండి 41 డిగ్రీల వరకు నమోదు అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ రోజు ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30 నుండి 40 కిమీ) తో కూడిన వర్షములు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. రేపు ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షాలు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది.తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఆకాశం పాక్షికంగా మేఘావృతంగా ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి సమయంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 39 డిగ్రీలు, 26 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు వాయువ్య దిశ నుంచి గాలి వేగం గంటకు 4 నుంచి 08 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది” అని వెదర్ బులెటిన్ లో పేర్కొ?న్నారు. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 37.4 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 26.2 డిగ్రీలుగా నమోదైంది. గాలిలో తేమ 75 శాతంగా నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట, కంచికచర్ల, నందిగామ, పెనుగంచిప్రోలు, గుంటూరు జిల్లా గుంటూరు, దుగ్గిరాల, మంగళగిరి, మేడికొండూరు, పెదకాకాని,తాడేపల్లి, తాడికొండ, తుళ్లూరు, పల్నాడు జిల్లా అమరావతి, అచ్చంపేట, పెదకూరపాడు మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. మిగిలిన చోట్ల ఎండ ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రజలు ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రయాణాల్లో ఉన్నవారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి.వైయస్సార్ జిల్లాలో 3 మండలాలు, అనకాపల్లి, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, శ్రీకాకుళం జిల్లాలో ఒక్కొక్క మండలంలో వడగాల్పులు వీచాయి. శ్రీకాకుళం జిల్లా కొత్తూరులో 44.8 డిగ్రీలు, పల్నాడు జిల్లా మాచర్లలో 44.7 డిగ్రీలు, ప్రకాశం జిల్లా మర్రిపూడిలో 44.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైయ్యాయి” అని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ తెలిపారు.

# మహానాడుకు టీడీపీ శ్రేణులకు చంద్రబాబు సాదరస్వాగతం..

(మొదటిపేజీ తరువాయి)

ఈనెల 27, 28 తేదీల్లో తలపెట్టిన ఈ పసుపు శ్రేణుల పండగకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. మొదటి రోజున ప్రతినిధుల సభ, రెండో రోజున ఎన్టీఆర్ జయంతి, బహిరంగ సభ జరగనున్నాయి. ఈ మేరకు 'మహానాడు పార్టీ ప్రతినిధుల సభకు ఆహ్వానము' పేరిట పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆహ్వానాలు పంపిస్తున్నారు. తన డిజిటల్ సైన్‌తో ఉన్న ఆహ్వాన పత్రికలతో పార్టీ కేడర్‌ను ఆహ్వానిస్తున్నారు.

## లేఖలో ఏముందంటే....

“ తెలుగుజాతి ఔన్నత్యాన్ని, ఆత్మగౌరవాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మన ప్రియతమ నాయకులు, రాష్ట్ర, దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పునకు నాంది పలికిన యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి శతజయంతి ఉత్సవాలను మహానాడు వేదికగా మరింత ఘనంగా జరుపుకుంటుంది తెలుగుదేశం. అలానే అన్నగారి జయంతి సందర్భంగా ప్రతి యేటా పార్టీ ప్రతినిధుల మహానాడును మే 27న జరుపుకోవడం మన సంప్రదాయం. రాజమహేంద్రవరం (వేమగిరి)లో నిర్వహిస్తున్న మహానాడులో రాజకీయ, సాంఘీక, ఆర్థిక, ఆరోగ్య, సంస్థాగత అంశాలపై మరియు ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలు, అప్రజాస్వామిక విధానాలపై చర్చ జరుగుతుంది. మే 28న భారీ బహిరంగ సభకు జరుగుతుంది. ఈ మహానాడులో మీరందరూ భాగస్వాములు కావాలని సాదరంగా ఆహ్వానిస్తున్నాను... అభినందనలతో మీ నారా చంద్రబాబు నాయుడు” అని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు.

టీడీపీ మహానాడుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేదికైన వేమగిరి, రాజమహేంద్రవరం ప్రాంతాలో ముస్తాబయ్యాయి. దీంతో ఆ ప్రాంతమంతా ఇప్పటికే పసుపు వర్ణమయ్యింది. మరోవైపు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతమంది వచ్చినా అందుకు తగ్గట్టుగా పార్టీ ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా భోజనాల కోసం పకడ్బంధీ ఏర్పాట్లు చేశారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ మహానాడులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు డీజీపీకి బుధవారం విజ్ఞప్తి చేశారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు లక్షలాదిగా మహానాడుకు రానున్నందున వారికి రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ ఎండీని కోరారు. ఈ మేరకు బుధవారం డీజీపీ, ఆర్టీసీ ఎండీలకు వేర్వేరు లేఖలు రాశారు.

# ఎంసెట్ ఫలితాలు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

లాగిన్ అవొచ్చు.తెలంగాణలో 96.35%, ఆంధ్రప్రదేశ్‌లో 92.50% హాజరు నమోదైంది. హైదరాబాద్‌లో అత్యధికంగా 97శాతం మంది విద్యార్థులు ఎంసెట్ పరీక్ష రాశారు. ఈ నెల 10, 11 తేదీల్లో అగ్రికల్చర్.. 12, 13, 14 తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలను నిర్వహించారు. అగ్రికల్చర్ ప్రిలిమినరీ కీ ని అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఈ కీపై అభ్యంతరాలకు అవకాశం కల్పించారు. అలాగే ఇంజనీరింగ్ ప్రిలిమినరీ కీని ఎంసెట్ కన్వీనర్ ప్రకటించారు. ఈ ఏడాది ఎంసెట్‌కు 3,20,683 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 3,01,789 మంది పరీక్ష రాశారు. 94.11% మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

# దశాబ్ది ఉత్సవాలతో ఘన కీర్తి రావాలి

(మొదటిపేజీ తరువాయి)

అనతి కాలంలోనే దేశం గర్వించేలా పదేళ్లకు చేరుకున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని.. అమరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ఘనకీర్తిని చాటిచెప్పేలా.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు, పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యచరణపై దిశానిర్దేశం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ముఖ్యమంత్రి సలహాదారులు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, సీఎంవో కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, డీజీపీ, జిల్లా ఎస్పీలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రోజు వారి కార్యక్రమాల గురించి, ఏరోజుకు ఏ కార్యక్రమం చేపట్టాలో కలెక్టర్లకు సీఎం సూచించారు. గ్రామాలు, నియోజకవర్గ, జిల్లాల వారిగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి కేసీఆర్ వివరించారు. మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్లకు సీఎం దిశా నిర్దేశం చేశారు. దశాబ్ది ఉత్సవాలకు సంబంధించిన ఖర్చులకు గానూ కలెక్టర్లకు రూ. 105 కోట్ల నిధులు విడుదల చేస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు.త్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో మంత్రులు, అన్ని శాఖల ఉన్నత అధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు, పోడు భూములకు సంబంధించి పట్టాల పంపిణీ, వచ్చే వర్షాకాలంలో హరితహారం, పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ తదితర అంశాలపై సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఆ విషయాల్లో ప్రభుత్వం తరఫున ఎలా ముందుకకు వెళ్లాలనే అంశంపైన కూడా కేసీఆర్ సూచనలు చేశారు.

# బ్యాంకులలో నోట్ల కొరత

(మొదటిపేజీ తరువాయి)

కోసం బ్యాంకులకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు తప్పట్లేదు. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ నోట్ల మార్పిడి ప్రక్రియను నిరంతరం పరిశీలిస్తున్నామని చెప్తున్నా.. పర్యవేక్షణ లోపం మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నది. నోట్ల మార్పిడి మొదలైన రెండో రోజే బ్యాంకుల్లో కరెన్సీ కొరత ఏమిటని ప్రశ్నిస్తున్నారు అంతా ఇప్పుడు. ఈ ఏడాది సెప్టెంబర్ 30దాకా రూ.2000 నోట్ల మార్పిడికి వీలుండగా, ఒకసారి రూ.20,000లకు మించి నోట్ల మార్పిడికి ఆర్బీఐ అవకాశం ఇవ్వని సంగతి తెలిసిందే. కాగా, చలామణిలో ఉన్న కరెన్సీలో రూ.2000 నోట్లు 10.8 శాతమని, వీటి విలువ రూ.3.6 లక్షల కోట్లని ఆర్బీఐ చెప్తున్నది.

## పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ప్రారంభించాలి

### సుప్రీంకోర్టులో దాఖలైన పిల్

**న్యూ ఢిల్లీ :**

ఢిల్లీలో కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని ఈనెల 28వ తేదీన ప్రధాని మోదీ ప్రారంభించనున్న విషయం తెలిసిందే. అయితే కొత్త పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ముర్ము చేత ఓపెనింగ్ చేసేలా లోక్‌సభ సెక్రటేరియేట్, కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టులో ఇవాళ పిల్ దాఖలైంది. సుప్రీంకోర్టు లాయర్ సీఆర్ జయ సుకిన్ ఈ పిటిషన్ ఫైల్ చేశారు. కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవ సెర్మనీలో రాష్ట్రపతి పేరును చేర్చలేదని, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లు ఆ పిల్‌లో పేర్కొన్నారు.పార్లమెంట్ అనేది సుప్రీం లెజిస్లేటివ్ సంస్థ అని, పార్లమెంట్‌లో రాష్ట్రపతి, ఉభయసభలు కూడా ఉంటాయని పిటీషన్‌లో తెలిపారు. ఉభయసభలకు సమన్లు జారీ చేసే, ప్రొరోగ్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉందని ఆ పిల్‌లో చెప్పారు. రాష్ట్రపతిని ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోవడం అసంబద్ధంగా ఉందన్నారు.

# నకిలీ ఐపీఎస్ అధికారి అరెస్ట్

**హైదరాబాద్ :**

నకిలీ ఐపీఎస్ అధికారి అవతారం ఎత్తి ఎన్ కౌంటర్ స్పెషలిస్టునని చెబుతూ చలామణి అవుతున్న ఓ నిందితుడిని ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఐపీఎస్ అధికారిని, ఆర్మీ కల్నల్ అని నమ్మించి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నకిలీ ఐపీఎస్‌ను ఏపీలోని భీమవరం పట్టణానికి చెందిన కార్తీక్ అలియాస్ నాగరాజుగా పోలీసులు గుర్తించారు. అయితే స్పెషల్ ఆపరేషన్ టీమ్ సంయుక్తంగా నకిలీ ఐపీఎస్ అధికారిని అరెస్ట్ చేసినట్లు మాదాపూర్ ఇంఛార్జీ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. నాగరాజు అలియాస్ కార్తిక్ పై అనేక నేరాలు ఉన్నాయని.. గతంలో బైక్ దొంగతనంలో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాడని పేర్కొన్నారు.ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలో సైతం ఆతను పని చేసినట్లు గుర్తించారు. గతంలో పోలీస్ ఉద్యోగాల కోసం ట్రై చేశాడని.. కానీ ఎక్కడ కూడా ఉద్యోగం రాలేదని డీసీపీ వెల్లడించారు. ఈ క్రమంలోనే అతడు నకిలీ ఐపీఎస్ అధికారికగా అవతారం ఎత్తినట్లు నమ్మించాడన్నారు. ఆర్మీ లో జాబ్ వచ్చిందని ఊరు, బంధువులను నమ్మించగా.. వారంతా ఇతడిని నమ్మి ఫ్లెక్సీలు సైతం పెట్టినట్లు స్పష్టం చేశారు. మధుసూదన్ అనే వ్యక్తిని నాగరాజు పోలీసుగా చెప్పుకొని బెదిరించాడని.. ఇదే విషయమై పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు అయ్యిందని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. గతంలో పీడీ యాక్ట్ కింద కూడా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. జైలు నుంచి విడుదల అయిన తర్వాత మళ్లీ నకిలీ దందాకు పాల్పడినట్లు వ్యాఖ్యానించారు. జార్ఖండ్ నుంచి ఆయుధాలు తీసుకొచ్చి దందా చేసేవాడని.. పోలీస్ అధికారిగా చాలా మందిని విచారించినట్లు కూడా వివరించారు. వారిని చిత్ర హింసలు పెట్టి పెద్ద ఎత్తున డబ్బును సంపాధించేవాడని పేర్కొన్నారు.చాలా మందికి జాబ్ లు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేశాడీ నకిలీ ఐపీఎస్. రవి శంకర్ అనే వ్యక్తిని ఫేక్ ఎన్ కౌంటర్ చేసినట్లు నమ్మించాడని తెలిపారు. అయితే కార్తీక్ వద్ద నుంచి మెడ్ పిస్టల్ తో పాటు మరో 23 వస్తువులను సీజ్ చేసినట్లు వెల్లడించారు. 2 లక్షలు విలువజేసే ప్రాపర్టీని కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. టెక్నీకల్ లో కూడా నాగరాజు బాగా అరితేరాడని.. గవర్నమెంట్ అధికారులతో, ధోనితో ఉన్నట్లు ఫేక్ ఫోటోలు క్రియేట్ చేశాడని అన్నారు. ఫేక్ కిడ్నాప్ డ్రామాలు ఆడి బాగా డబ్బులు సంపాదించినట్లు వెల్లడించారు. అనేక ఫేక్ ఐడీలు క్రియేట్ చేసినట్లు మాదాపూర్ ఇంఛార్జీ డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు.నల్గొండ జిల్లా అదిసర్లపల్లి మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన నార్ల నరేష్ ఇంటర్ వరకు చదివి డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ చదువుతున్నాడు. ఈ క్రమంలోనే జల్సాలకు అలావాటు పడ్డాడు. ఎలాగైనా సరే ఎక్కువ డబ్బులు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం ఓ పథకం వేశాడు. అందులో భాగంగానే ఆర్మీ యూనిఫారం, ఎయిర్ పిస్టల్ తో పాటు నకిలీ గుర్తింపు కార్డును తయారు చేసుకున్నాడు. గ్రామస్థులందరికీ ఆర్మీలో పని చేస్తున్నట్లుగా ప్రచారం చేసుకున్నాడు. ఊళ్లోని యువకులకు మర్చంట్ నేవీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి ఐదుగురు వ్యక్తుల నుంచి ఐదు లక్షల రూపాయల చొప్పున డబ్బులు వసూలు చేశాడు.

# 2025 నాటికి 6 జీ టెక్నాలజీ

(మొదటిపేజీ తరువాయి)

చేశారు.టెలికాం టవర్‌లో అత్యాధునిక పరికరం రెడియో పరికరమని.. అయితే ఇండియాలో తయారు చేసిన రేడియే పరికరాన్నే అమెరికాలో ఎక్కవగా ఏర్పాటు చేస్తున్నారని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. అలాగే దేశంలో 4జీ, 5జీ స్టాక్ విస్తరణ బీఎస్ఎన్‌లో ప్రారంభమైందని చెప్పిన ఆయన చండీగఢ్, డెహ్రాడూన్‌ల మధ్య 200 స్థానాల్లో వీటిని ఇన్‌స్టాల్ చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 4జీ సేవలు అందిస్తున్న బీఎస్ఎన్ఎల్ నవంబర్, డిసెంబర్ నాటికి 5జీకి మారుతుందని తెలిపారు. అయితే ఇంకా 1581 గ్రామాలకు 4జీ సేవలు రావాల్సి ఉన్నాయని.. వీటి కోసం కేంద్రం నిధులు మంజూరు చేసిందని.. ఈ బాధ్యతను బీఎస్ఎన్ఎల్‌కు అప్పజెప్పినట్లు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ 6జీ విజన్ డ్యాకుమెంటేషన్‌ను సమర్పించి.. 6జీ ఆర్ అండ్ డీ టెస్ట్ బెడ్‌ను ప్రారంభించారు. 2022 అక్టోబర్‌లో ఇండియాలో 5జీ టెక్నాలజీని ప్రారంభించగా.. కేవలం ఐదు నెలల్లోనే లక్ష 5జీ నెట్‌వర్క్ సైట్లు అందుబాటులోకి వచ్చాయని.. ఆ తర్వాత మరో మూడు నెలల్లో లక్ష సైట్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పటికే 2 లక్షల 5జీ సైట్లు పూర్తికాగా 2023 డిసెంబర్ 31 నాటికి మరో 1.5 లక్షల సైట్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం భారత 6జీ మిషన్‌ను రెండు భాగాలుగా విభజించాలని నిర్ణయించింది. 2023-2025 మధ్య మొదటి దశలో దేశంలోని పలు ప్రాంతాల్లో 6జీ సర్వీసులను ప్రారంభించాలని, అలాగే 2025-2030 మధ్య రెండో దశలో మిగిలిన ప్రాంతాల్లో ఆ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.

# బెజవాడపై వైఎస్సార్సీపీ కొత్త వ్యూహం

**విజయవాడ :**

రాష్ట్రంలో అన్ని పార్లమెంటు నియోజక వర్గాల్లో పాగా వేయాలన్న వైసీపీ ఆశలు బెజవాడలో మాత్రం నెరవేరలేదు. సామాజిక సమీకరణలు, కుల ప్రభావంతో కొనసాగుతున్న సరళికి గండి కొట్టాలని వైసీపీ భావిస్తోంది.బెజవాడ పార్లమెంటు నియోజక వర్గంపై వైసీపీ జెండా ఎగురవేయాలని భావిస్తోన్న వైసీపీ కొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. వరుసగా రెండుసార్లు బెజవాడలో వైసీపీ అభ్యర్థులు ఓటమి పాలవ్వడంతో ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా పార్టీ జెండాను బెజవాడ వీధుల్లో రెపరెపలాడించాలని వైసీపీ భావిస్తోంది.విజయవాడలో గత నలభై ఏళ్లలో ఎంపీలుగా గెలిచిన అభ్యర్థులంతా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆ అంశాన్నే ప్రధానాస్త్రంగా చేసుకోవాలని వైసీపీ భావిస్తోంది. ఉమ్మడి కృష్ణా రాజకీయాల్లో తిరుగులేని ప్రభావాన్ని చూపించిన కమ్మ సామాజిక వర్గానికి చెక్ పెట్టడానికి బీసీ అభ్యర్థిని బరిలో దించాలనే ఆలోచన కూడా ఆ పార్టీలో ఉన్నట్టు తెలుస్తోంది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వత తొలిసారి జరిగిన ఎన్నికల్లో బెజవాడ నుంచి హరిశ్చంద్ర చటోపాధ్యాయ ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. ఆ తర్వాత 1957 నుంచి 80వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తూ వచ్చారు. 1984లో టీడీపీ తరపున వడ్డే శోభనాద్రీశ్వరరావు గెలిచారు. అప్పటి నుంచి నలభై ఏళ్లుగా బెజవాడలో కమ్మ సామాజిక వర్గం తప్ప మరో వర్గానికి చెందిన అభ్యర్థికి అవకాశం లేకుండా పోయింది.1984 నుంచి బెజవాడ పార్లమెంటు అభ్యర్థి అంటే కేవలం ఓ సామాజిక వర్గానికి చెందిన వారికే అవకాశం



ఉంటుందనే భావన ప్రజల్లో స్థిరపడిపోయింది. పార్టీలు ఏవైనా కేవలం కమ్మ అభ్యర్థులను మాత్రమే బరిలో దింపడానికి మొగ్గు చూపాయి. జనాభా పరంగా, ఓట్ల పరంగా అన్ని కులాలకు చెందిన వారు విజయవాడ పార్లమెంటు పరిధిలో ఉన్నా ఆర్థికంగా పుష్కలంగా వనరులు ఉండటంతో పాటు, వ్యవసాయ రంగంలోను ఆధిపత్యం కలిగి ఉండటంతో పార్టీలన్ని ఆ కులానికే ప్రాధాన్యత ఇస్తూ వచ్చాయి.టీడీపీ ఆవిర్భావం తర్వాత ఈ భావన మరింత బలపడింది. కృష్ణా,గుంటూరు జిల్లాల్లో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారిని పార్లమెంటు సభ్యులుగా ఎంపిక చేయడం అన్ని రాజకీయ పార్టీలకు అలవాటుగా మారిపోయింది. 1980లో ఎంపీగా చెన్నుపాటి విద్య గెలిచారు. గోరా కుమార్తెగా గుర్తింపుతో పాటు, మెట్టినింటి గుర్తింపు కూడా ఆమెకు కలిసొచ్చాయి. ఆ తర్వాత వడ్డే శోభనాద్రీశ్వరరావు రెండు సార్లు టీడీపీ తరపున ఎంపీగా గెలిచారు. 1996,98లో పర్వతనేని ఉపేంద్ర రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 99లో గద్దె రామ్మోహన్, 2004,2009లో లగడపాటి రాజ గోపాల్, 2014,19లో కేశినేని నానిలు ఎంపీ లుగా గెలిచారు.బెజవాడ నుంచి ఎంపీలుగా గెలిచిన అభ్యర్థులు, పార్టీలు మారినా వారి సామాజిక వర్గాలకు మారకపోవడంపై వైసీపీ ఇప్పుడు దృష్టి పెట్టింది. 2014లో వైసీపీతరపున పారిశ్రామికవేత్త కోనేరు రాజేంద్రప్రసాద్ పోటీ చేశారు. 2019లో సినీ నిర్మా?త పొట్లూరి వరప్రసాద్ పోటీ చేశారు. 2019లో కేశినేని నాని 8726ఓట్ల తేడాతో గెలుపొందారు. వైసీపీ విజయవాడ నుంచి ఎంపీ అభ్యర్థులుగా కమ్మ వర్గానికి చెందిన అభ్యర్థులను పోటీలో నిలిపినా ఫలితం లేకపోవడంతో ఈసారి ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులను బరిలో దింపేందుకు సిద్ధమవుతోంది.విజయవాడ పార్లమెంటు అభ్యర్థిగా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి ఎందుకు అవకాశం ఇవ్వాలనే యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని కలిసొస్తే ఆర్థికంగా పుష్కలమైన వనరులు ఉన్న బలమైన బీసీ అభ్యర్థిని విజయవాడ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినా ఆశ్చర్యం లేదంటున్నారు. గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గంలో కూడా ఇదే రకమైన పరిస్థితి ఉండేది.1989వరకు అక్కడ కేవలం కమ్మ అభ్యర్థులు మాత్రమే ఎంపీ అభ్యర్థులుగా ఉండేవారు. 1991లో కేపీ రెడ్డయ్యను టీడీపీ బరిలోకి దింపింది. ఆ తర్వాత బందరు పార్లమెంటు కాస్త బీసీ కోటాలోకి వెళ్లిపోయింది. ప్రస్తుతం విజయవాడలో కమ్మ సామాజిక వర్గ ఆధిపత్యానికి గండికొట్టడానికి, ఇతర కులాలను తమ వైపు ఆకర్షించడానికి వైసీపీ ఇదే ఫార్ములా అమలు చేస్తుందని చెబుతున్నారు. వైసీపీ తరపున ఎంపీగా ఎంట్రీ ఇచ్చే బీసీ అభ్యర్థి ఎవరనే సస్పెన్స్ మాత్రం కొనసాగుతోంది.

# తెలంగాణలో స్టీల్ బ్యాంకులు

**హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు పంచాయతీ రాజ్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో స్టీల్ బ్యాంకును ఏర్పాటు చేస్తోంది. దీంతో ప్లాస్టిక్ స్థానంలో స్టీల్ వస్తువులను వాడనున్నారు. సిద్దిపేట జిల్లాలోని మొత్తం పంచాయతీలు స్టీల్ బ్యాంకును ఏర్పాటు చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచాయి. మిగిలిన జిల్లాలు కూడా అదే బాటలో ఉన్నాయి. అయితే పర్యావరణానికి తీవ్ర స్థాయిలో హానీ కల్గజేస్తున్న ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ఉన్న అన్ని అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. దేశవ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిస్తూ.. కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే మన రాష్ట్రం చేపట్టన స్టీల్ బ్యాంక్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. స్టీల్ బ్యాంక్ కార్యక్రమంలో భాగంగా.. పంచాయతీ రాజ్ కార్యాలయాన్ని నిర్వహించే సమావేశాలు, అక్కడికి వచ్చే ప్రజలు, అధికారులు, సిబ్బంది, తాగునీరు, భోజనాలు చేయడం తదితర వాటి కోసం ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్ ను వాడేలా స్టీల్ బ్యాంకును రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.స్టీల్ గ్లాసులు, మగ్గులు, ప్లేట్లు, గిన్నెలు, స్టీల్ బాటిల్స్ కొనుగోలు చేస్తారు. వీటినే అన్ని కార్యక్రమాల్లో వినియోగిస్తారు. ప్రస్తుతానికి రాష్ట్రంలోని 170 మండలాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో స్టీల్ బ్యాంక్ ను ఏర్పాటు చేశారు. మరికొన్ని మండల్లాలోని గ్రామ పంచాయతీలు స్టీల్ వస్తువులను కొనుగోలు చేస్తున్నాయి. అన్ని గ్రామ పంచాయతీల్లో బ్యాంకును ఏర్పాటు చేసి సిద్దిపేట జిల్లా ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచింది. ఈ జిల్లాలో ఉన్న 23 మండలాల్లోని 499 పంచాయతీ కార్యాలయాల్లో స్టీల్ బ్యాంక్ ను ఏర్పాటు చేశారు. నల్గొండ జిల్లాలో 14 మండలాలు, నిజామాబాద్ లో 11, ఆదిలాబాద్ లో 10 మండలాల్లోని పంచాయతీల్లో వీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు.

# ార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం దుదృష్టకరం

## డాక్టర్ నర్రెడ్డి తలసిరెడ్డి

**బద్వేలు**

ఈనెల 28న భారత పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవానికి భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌముది ముర్మును కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆహ్వానం పంపకపోవడం దురదృష్టకరం, ఆక్షేపనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వ చర్య రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం, ప్రజాస్వామ్యాన్ని పరిహసించడం మోడీ నిరంకుషత్వానికి పరాకాష్ట అన్నారు, భారత పార్లమెంటు భవనం దేశ సార్వభౌమత్వానికి ప్రతీక అదేవిధంగా భారత రాష్ట్రపతి దేశ ప్రథమ పౌరురాలు పార్లమెంట్ అంటే రాష్ట్రపతి ప్లస్ లోక్సభ ప్లస్ రాజ్యసభ అని భారత రాజ్యాంగం 79 వ అధికరణలో స్పష్టంగా పేర్కొనబడింది, ఇంటి యజమానిని సంప్రదించకుండా, ఆహ్వానించకుండా, సంబంధం లేకుండా గృహప్రవేశం చేస్తే ఎలా ఉంటుందో అలా ఉంది మోడీ ప్రభుత్వ వైఖరి, ఒక గిరిజన మహిళను భారత ప్రథమ పౌరురాలిగా, భారత రాష్ట్రపతిగా చేసిన ఘనత బిజెపిది అని గతంలో ప్రధాని మోడీ అన్నారు అటువంటి గిరిజన మహిళను భారత ప్రథమ పౌరురాలు, భారత రాష్ట్రపతి అయిన శ్రీమతి ద్రౌముది ముర్మును ఇలా అవమానపరచడం న్యాయమా? ధర్మమా? సమంజసమా అని తులసిరెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైనా పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంపై పునరాలోచించాలని తులసి రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

**రాష్ట్ర పోలీసుల తీరు గర్హనీయం.**

అమరావతి రైతులపై ఉక్కు పాదం అవినాష్ రెడ్డి అనుచరులకు దాసోహం అన్నట్లుంది రాష్ట్ర పోలీసు యంత్రాంగం పనితీరు అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు, అమరావతిలో భూమిని ఇచ్చిన రైతుల, మహిళల శాంతియుత నిరసన కార్యక్రమం పై ఉక్కు పాదం మోపి అరెస్టు చేసి నిరసన కార్యక్రమాన్ని భగ్నం చేసిన పోలీసులు కర్నూలులో అవినాష్ రెడ్డి అనుచరుల నిరసన కార్యక్రమానికి దగ్గరుండి సహకరించడం విడ్డూరం, అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ఆఫ్ఘనిస్తాన్ ను మించిపోయింది అని తులసిరెడ్డి ధ్వజమెత్తారు.

# సెంట్రల్ విస్టాలో వాస్తు లోపాలు

**న్యూఢిల్లీ :**

కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ అట్టహాసంగా ప్రారంభించిన సరికొత్త పార్లమెంట్ భవనం సెంట్రల్ విస్తా చుట్టూ వివాదాలు ముసురుతున్నాయి. పాత పార్లమెంటు భవనం 1927లో ప్రారంభం కాగా, మరో వందేళ్లకు భారత పార్లమెంట్ తన అడ్రస్ మార్చుకోనుంది. సెంట్రల్ విస్తా విషయంలో దాదాపు ప్రతి అంశం వివాదాలకు కారణం అవుతోంది. సెంట్రల్ విస్తా మొత్తం ప్రాజెక్ట్ 2026 నాటికి పూర్తి కానుంది. ప్రస్తుతానికి పార్లమెంట్ సభ్యుల సమావేశాలు జరిగే లోక్ సభ, రాజ్య సభ సముదాయాలను పూర్తి చేశారు. ఈ భవనాలను ఈ నెల 28వ తేదీన ప్రారంభించాలని మోడీ భావిస్తున్నారు.మే 28 సావర్కార్ జయంతి అయినందున ఆ రోజు ప్రారంభోత్సవం జరపరాదన్న వాదన బలంగా వినబడుతోంది. బ్రిటిషర్ల కాలు మొక్కి శిక్ష నుంచి తప్పించుకున్న సావర్కార్ అసలు దేశ భక్తుడే కాదని వీరి వాదన. కానీ బీజేపీ మాత్రం సావర్కార్ ను మచ్చ లేని దేశ భక్తుడిగా గుర్తిస్తోంది. ఇది ఒక అంశం అయితే, సెంట్రల్ విస్తాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేత ప్రారంభోత్సవం జరిపించాలంటూ 19 ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చాయి. ఇంకా కొన్ని రాజకీయ పక్షాలు స్పందించాల్సి ఉంది. అయితే సెంట్రల్ విస్తాను ప్రధాని మోడీ మాత్రమే ప్రారంభిస్తారనని అది కూడా సావర్కార్ జన్మదినం రోజైన మే 28వ తేదీనే జరుగుతుందని బీజేపీ చెబుతోంది. ఇదిలా ఉంటే రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఇంత వరకూ ఆహ్వానం కూడా పంపించలేదని ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి.ప్రస్తుత పార్లమెంటు భవనం 1911 నుంచి 1932 వరకూ నిర్మాణం జరుపుకుంది. కాగా 1927లో నిర్మాణం కాకముందే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం హౌస్ ఆఫ్ పార్లమెంట్ ను ప్రారంభించింది. బ్రిటిష్ ఇంజనీర్లు ఎడ్వర్డ్ లూత్యాన్, హెర్బర్ట్ బెకర్ లు భారత పార్లమెంట్ భవనాన్ని డిజైన్ చేసి నిర్మించారు. భారతదేశ ఆధినిక చరిత్ర ఈ పార్లమెంట్ భవనంతో ముడివేసుకుంది. అంబేద్కర్, నెహ్రూ, ఇందిరాగాంధీ, పటేల్, వాజ్ పేయి, జగ్జీవన్ రామ్, పీవీ నరసింహారావు, నీలం సంజీవరెడ్డి, వీవీగిరి, అబ్దుల్ కలాం, సర్వేపల్లి , జాకీర్ హుస్సేన్, రాజీవ్ గాంధీ వంటి దిగ్గజాలు ఆధునిక భారతదేశానికి దిశానిర్దేశం చేశారు. అలాంటి ప్రపంచంలోనే అత్యద్భుతమైన పార్లమెంట్ భవనాలలో ఒకటిగా చెప్పుకునే భారత పార్లమెంట్ భవనం ఇక ముందు ఆ ఖ్యాతిని కోల్పోనుంది. ప్రస్తుత భవనం నిర్మించి శతాబ్దం కావస్తున్న నేపథ్యంలో మరో భవనాన్ని మోడీ సర్కార్ నిర్మిస్తోంది. ఖర్చు విషయం పక్కన పెడితే చారిత్రక ప్రాధాన్యతను మనం కోల్పోతున్నమన్నది వాస్తవం. ప్రపంచంలో అతి పురాతన ప్రజాస్వామ్య దేశం అమెరికాలోని పార్లమెంట్ భవనానికి 230 సంవత్సరాలు పూర్తయ్యాయి. అంతటి అమెరికా కూడా చారిత్రక మూలాలను వదల కుండా ఇప్పటికీ కేపిటల్ హిల్ ను తమ పార్లమెంట్ భవనంగా గౌరవిస్తోంది. సెంట్రల్ విస్తా గురించి చూస్తూ గుజరాత్ కు చెందిన విమల్ పటేల్ అనే వాస్తు శిల్పి అధీనంలో సెంట్రల్ విస్తా రూపొందుతోంది. ఈ భవన సముదాయం వాస్తుతంత్ర విధానంలో నిర్మితం అవుతోందని విమల్ పటేల్ బృందం చెబుతోంది. సెంట్రల్ విస్తా వాస్తుపై పండితులు పెదవి విరుస్తున్నారు. 86 ఎకరాల్లో నిర్మితం అవుతున్న ఈ ప్రాజెక్ట్ వాస్తుకు పూర్తి విరుద్ధమని వారి వాదన. త్రికోణ ఆకారంలో నిర్మితం అవుతున్న సెంట్రల్ విస్తా చివరికి నష్టాలను కలిగిస్తుందని లెక్కలు వేస్తున్నారు. ఒరిస్సా భువనేశ్వర్ లోని బ్రహ్మేశ్వర దేవాలయం వాస్తు సెంట్రల్ విస్తాలో కనిపిస్తుందని దేవాలయాల వాస్తు మరో నిర్మాణానికి పెట్టడం అరిష్టమని పండితులు వాదిస్తున్నారు. ఏది ఏమైనా సెంట్రల్ విస్తా బీజేపీ నాయకత్వానికి మరో తలనొప్పిగా మారిందని చెప్పక తప్పదు.

# అక్రమ ఇసుక మాఫియాను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే

**నరసన్నపేట**

జలుమూరు మండలం పర్లాం గ్రామం సమీపంలో గల ఇసుక ర్యాంపు వద్ద అక్రమంగా డంపింగ్ పేరుతో పట్టపగలు రాత్రి అనే తేడా లేకుండా ఎటువంటి పరిమిట్లు లేకుండ సుమారు 10 టిప్పర్లు, 3 ప్రొక్లేన్లతో యాదేచ్చగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణను మాజీ ఎమ్మెల్యే రమణమేర్తి అడ్డుకున్నారు. లారీలను ఆపివేసారు. సిబ్బందిని ప్రశ్నించగా తమకు ఎటువంటి పరిమిసన్లు లేవు అనడంతో వెంటనే అధికారులు, పోలీసులు, ఎస్సీబీ, రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు స్పందించక పోవడంతో సుమారు ఎండలో రెండు గంటలు నిరసన చేపట్టారు. అధికారులకు ఫోన్ చేసి మాట్లాడుతూ ఈ ఇసుక మాఫియాలో ఉన్నది ఎవరన్నది ప్రజలు గమనిస్తున్నారని మంచి పద్ధతి కాదని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి ఎవరైతే అక్రమాలకు పాల్పడుతున్న వారి మీద చర్యలు తీసుకోవాలని చెప్పి డిమాం డ్ చేసారు. రాష్ట్రంలోనే మట్టి, ఇసుక,కొండలు, గనులు అక్రమ తవ్వకాలు చేపట్టి మాఫియాలో జరుగుతుంటే నియోజక వర్గంలో దానికి పది రెట్లు కొండలు ఇసుక, గనులు మాయమ వుతున్నాయి అని ఎవరైతే ఈ మాఫియా వెనకున్నారో వారి మీద చర్యలు తీసుకోవాల్సిం దిగా అధికారులకు డిమాండ్ చేసారు.

# 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి ఖాయం

**వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారు**

**ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు**

**గుర్రంపాటి వెంగళరెడ్డి, బైసాని రవిశంకర్ రెడ్డి**

**బద్వేలు**

2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయ కేతనం ఎగురవేయడం ఖాయమని బద్వేలు తెలుగుదేశం పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి సీనియర్ నాయకుడు బైసాని రవి శంకర్ రెడ్డి ధీమా వ్యక్తపరిచారు. గతంలో జరిగిన ఎన్నికలు వేరు జరగబోయే ఎన్నికలు వేరు అని ఆయన తెలిపారు వైకాపా నాలుగు సంవత్సరాల పాలనపై ప్రజలు అన్ని విధాలుగా విసుగెత్తి పోయారని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలనుముఖ్యమంత్రి అన్ని విధాల బురిడి కొట్టించినట్లు ఆయన ఆరోపించారు. సంక్షేమ పథకాలు కేవలం కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయి తప్ప అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందడంలేదని ఆయన ఆరోపించా.రు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లు మూసి వేయించి పేదల ఉసురు పోసుకున్నట్లు ఆరోపించారు. నిరుద్యోగులకు భృతి విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి గండి కొట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేదని చెప్పారు కుల మతాలకతీతంగా ప్రతి పండగకు ఉచితంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేసే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి ఈ పథకాలు ఎత్తివేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రైతులను జగన్ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని జగన్మోహన్ రెడ్డి పదే పదే చెప్పడం రైతుల ఆగ్రహానికి కారణమైందన్నారు. పేరుకే రైతుల సంక్షేమం అని చెబుతున్న ముఖ్యమంత్రి రైతులపై ఏమాత్రం శ్రద్ధ కన పరచడం లేదని అరోపించారు. తెలుగుదేశం పార్టీ హయాములో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉండే వారిని కక్షలు కార్పన్యాలు ప్రజల మధ్య ఉండేవి కావన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతిపక్ష నేతలపై అనేక కేసులు బనాయించి వారిని జైలు పాలు చేయడమే గాక మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో చదువుకుంటున్న బాలికలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కళాశాలలకు వెళ్లిన బాలికలు నడిరోడ్డుపై దారుణ హత్యలకు గురవుతున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఉదాహరించారు. నేరాలు అరికట్టే విషయంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు ఆరోపించారు. సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయినట్లు వారు ఆరోపించారు. అనేక విషయాలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనపై విసిగించింది ఉన్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో తాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ఈ విషయాలన్నీ బయటికి వచ్చినట్లు తెలిపారు ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఓట్లు వారి చేతికి వస్తే వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీలోని 35 వార్డులలో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉందని అలాగే బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉందని వారు పేర్కొన్నారు అన్ని వార్డులలో పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారి మనోభావాలు తెలుసుకున్నట్లు తెలిపారు. బద్వేలు మున్సిపాలిటీలో దాదాపు 53 వేల మంది ఓటర్లు ఉన్నారు 64 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఓటర్లలో దాదాపు 70 శాతం మంది తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు ఒక విధంగా చూసుకుంటే బద్వేల్ పట్టణం మొదటినుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది కొన్ని తప్పిదాల వల్ల ఓటర్లు తెలుగుదేశం పార్టీపై అభిమానం ఉన్నప్పటికీ అటు ఇటు వెళ్లారు కానీ ఇప్పుడు పట్టణంలో పూర్తిగా పూర్వ పరిస్థితులు తెలుగుదేశం పార్టీకి వచ్చాయి ఆ పార్టీకి పెద్ద ప్లస్ గా మారింది ఒక ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు ఇదే విషయాన్ని తెలిపారు ఈసారి జరిగే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదని వెంగళరెడ్డి రవిశంకర్ రెడ్డి పూర్తి ధీమా కనపరిచారు.

# మానవత్వం చాటుకున్న న్యూ విజయనగరం యూత్

**విజయనగరం**

గత రెండు రోజులుగా అంత్యక్రియలకు డబ్బులు లేక విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో ఉన్న ఒక అనాధ శవానికి అంత్యక్రియలు చేసి న్యూ విజయనగరం యూత్ ప్రెసిడెంట్ అంబులెన్స్ శివ,సెక్రెటరీ అనిల్ కుమార్... మానవత్వాన్ని చాటుకున్నారు.
వివరాల్లోకి వెళితే
ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బుధవారం కడప నుంచి మట్టి పని నిమిత్తం సాలూరు వచ్చిన గోపాల్ నాయుడు అనే వ్యక్తి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మరణించడం జరిగింది.... చనిపోయిన వ్యక్తి భార్య డబ్బులు లేక బాధ పడుతుండటం చూసిన న్యూ విజయనగరం యూత్ సభ్యులు మృతదేహానికి అంతిక్రియలు మేము చేస్తాం అని ముందుకు వచ్చి ఈరోజు రింగ్ రోడ్డు లో ఉన్న వైకుంఠ ద్వారం లో తమ సొంత డబ్బుకు ఖర్చు చేసి మృతదేహానికి అంతిక్రియలు జరిపారు... న్యూ విజయనగరం యూత్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శివ సెక్రటరీ అనిల్ మాట్లాడుతూ మృతుడి భార్య యొక్క ఆవేదన చూడలేక మేము ఈ కార్యక్రమం చేయడానికి ముందుకు వచ్చామని, ఇలా ఎవరు లేని అనాధ మృతదేహాలకు మేము అంత్యక్రియలు చేస్తూ ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు అరవింద్ సందీప్ , సాయి కృష్ణ ,తరుణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు,

## లారీని ఢీకొన్న ఇన్నోవా..ముగ్గురు మృతి

**నెల్లూరు**

నెల్లూరు జిల్లా మనుబోలు మండలం బద్దేవోలు క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో ముగ్గురు మృతి చెందారు. ఐదుగురికి గాయాలు అయ్యాయి. మృతుల్లో నెలల చిన్నారి వుంది. ముందు వెళ్తున్న లారీని ఇన్నోవా కారు వెనకనుంచి ఢీకొట్టింది. ఇన్నోవా చెన్నై వైపు వెళుతోంది. మృతులంతా అక్కడికక్కడే మరణించారు. ఘటనలో ఇన్నోవా నుజ్జు నుజ్జు అయింది. మృతుల వివరాలు తెలియాల్సి వుంది..

## బంగారం స్వాధీనం

**రంగారెడ్డి**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మరోసారి అక్రమ బంగారం బయటపడింది. ఈ సారి అరకిలోకి పైగా బంగారాన్ని అధికారులు పట్టివేసారు. మస్కట్ నుండి హైదరాబాద్ వచ్చిన ఓ ప్రయాణికుడి నుండి 685 గ్రాముల బంగారం కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బంగారాన్ని పేస్టు రూపంలో మార్చి శరీర అంతర్భాగంలో దాచుకొని వచ్చినట్లు గుర్తించారు. రూ 42.78 లక్షల విలువచేసే బంగారం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మధ్యప్రదేశ్ వాసిగా గుర్తించారు.

## లారీ క్యాబిన్ కు ఉరేసుకుని డ్రైవర్ ఆత్మహత్య

**అంబేద్కర్ కోనసీమ**

కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం ఈతకోట టోల్గేట్ సమీపంలో జాతీయ రహదారి 216 (ఏ) రోడ్డుపై లారీ క్యాబిన్ పైభాగానికి తాడుతో ఉరి వేసుకొని లారీ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం తెల్లవారుజామున జరిగినట్లు స్థానికులు తెలిపారు. జెఎస్ఆర్ సంస్థ (లక్ష్మి వెంకటేశ్వర లారీ సర్వీస్) చెందిన ఎపి16 టివి 6145 నెంబర్ గల లారీ డ్రైవర్గా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటనపై మరిన్ని వివరాలు తెలియవలసి ఉంది

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**నెల్లూరు**

ఉమ్మడి నెల్లూరు జిల్లా మనుబోలు జాతీయ రహదారిపై బద్దెవోలు క్రాస్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగివున్న కంటైనర్ ను వెనుక వైపు నుండి ఇన్నోవా కారు ఢీకొట్టడంతో ముగ్గురు దుర్మరణం చెందారు.. మృతి చెందిన వారిలో కారు డ్రైవరు, యువతి ,నాలుగేళ్ల బాలుడు ఉన్నారు... గాయపడ్డ మరో నలుగురిని చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు... అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది...మృతులు కొడవలూరు మండలం దామెరగుంట నుండి చెన్నై కు హాస్పిటల్ కు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది... ప్రమాదంలో మృతిచెందిన వారు యువతిని మెర్సి(15 ), సనత్ తేజ్, (5)రామారావు( 35) గా గుర్తించారు... ప్రమాద సమయంలో కారులో మొత్తం ఎనిమిది మంది ప్రయాణం చేస్తున్నారు... క్షతగాత్రులను కోవూరు మండలం పడుగుపాడు వీఆర్వో నాగేశ్వరరావు కుటుంబ సభ్యులుగా గుర్తించారు... ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కంటైనర్ కింద కారు ఇరుక్కుపోవడంతో క్రేన్ ఉపయోగించి మృతదేహాలను వెలికి తీశారు... పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

## వ్యక్తి అనుమానస్పద మృతి

**అన్నమయ్య**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం దేశెట్టిపల్లి గ్రామానికి చెందిన మద్రి కిష్టయ్య( 47) సాయంకాలం ఐదు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. రాత్రి 10 గంటలు దాటిన భర్త కిష్టయ్య ఇంటికి రాకపోవడంతో భార్య సుకన్య చాలాసార్లు ఫోన్ చేసింది. ఫోన్ లిఫ్ట్ చేయలేదు తెల్లవారేసరికి గ్రామం పక్కనే ఉన్న మామిడి తోటలో శవమై తేలాడు. మామిడి తోటలో మామిడికాయలు కు వెళ్లడంతో తోట యజమానులు కొట్టి చంపారని బంధువులు ఆరోపిస్తున్నారు. లేక ఇంకేమైనా కుట్ర కోణాలు ఉన్నాయా తెలియాల్సి ఉంది. కిష్టయ్య మృతి చెందడంతో నలుగురు పిల్లలు భార్య వీధిన పడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి డాగ్ స్క్వాడ్ ను తెప్పించారు.

## పాల ట్యాంకర్ పేలి ఒకరి మృతి

**అన్నమయ్య**



అన్నమ్మయ్య జిల్లా రాయచోటి వరిగ క్రాస్ వద్ద గల విజయ పాల సీతలీకరణ కేంద్రం లో పాలు నిల్వ చేసే ట్యాంకర్ పేలి వ్యక్తి మృతి చెందాడు. మరొకరికి గాయాలు అయ్యాయి. మృతుడు జోగేంద్ర సింగ్ (32) మెహందీ పూర్, హర్యానా కి చెందిన టెక్నీషియన్ గా గుర్తించారు.
క్షత గాత్రుడు నాగరాజు (45) చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్యాంకర్లో నెలకొన్న శీతలీకరణ సమస్యను పరిష్కరించాడానికి మృతుడు హర్యానా నుండి వచ్చినట్లు సమాచారం. రిపేరు చేసే సమయంలో ట్యాంకర్ లో గ్యాస్ ఒత్తిడి ఎక్కువ కావడం తో ట్యాంకర్ పేలిపోయింది. ట్యాంకర్ లోని మృతదేహాన్ని అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం అందిన పోలీసులు వెంటనే సంఘటనా స్థలాన్ని చేరుకొని జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసారు.

# ఆర్ ఫైవ్ జోన్‌లో లేఅవుట్లు రెడీ..

**గుంటూరు,:**

ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి రాజధాని ప్రాంతంలో పేదల ఇళ్ళ పట్టాల పంపిణీ సాకారం కానుంది. కోర్టు కేసులు కొలిక్కి రావటం, అమరావతి రైతుల వ్యతిరేకత మధ్య ఆర్ 5 జోన్ లో ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి ఈ నెల 26వ తేదీన లబ్దిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన 50 వేల మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను ప్రభుత్వం ఇవ్వనుంది. అమరావతి పరిధిలోని పలు గ్రామాల పరిధిలో సుమారు 1402.58 ఎకరాల్లో 25 లే అవుట్లు వేసి అభివృద్ధి పనులు చేపట్టారు. కొన్ని లే అవుట్ లలో అభివృద్ధి ప్రక్రియ పూర్తి అయ్యింది. సరిహద్దు రాళ్లు వేయటమే కాకుండా వాటి పై నెంబరింగ్ ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. ఆ యా లే అవుట్ల దగ్గర లే అవుట్ మ్యాప్ లను కూడా ప్రదర్శనకు పెట్టారు.మరోవైపు వెంకటపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర భారీ బహిరంగ సభకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సభకు 50 వేల మంది లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు కలిపి మొత్తంగా సుమారు రెండు లక్షల మంది వస్తారని అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తుగా లే అవుట్ లలోనే సభ ఏర్పాటు చేయాలని భావించినా?గ్రామాల రహదారులు ఇరుకుగా ఉండటంతో సీడ్ యాక్సిస్ పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని సభకు ఎంపిక చేశారు. ఆ పక్కన వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని ఏర్పాటు చేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా లాంఛనంగా పట్టాల పంపిణీ కార్యక్రమం ముగిసిన తర్వాత లబ్దిదారులకు షెడ్యూల్ తేదీలు ఖరారు చేసి వాటి ప్రకారం పట్టాలు అందజేస్తారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం కొనసాగించనున్నారు. మొత్తం లే అవుట్ స్థలంలో 38 శాతం మాత్రమే ప్లాంటింగ్ చేశారు. మిగిలిన భూమిలో అంతర్గత రోడ్ల కోసం ఎక్కువ స్థలం కేటాయించారు. అప్రోచ్, అంతర్గత రోడ్లకు 36 శాతం భూమిని కేటాయించారు. మొత్తం ల్యాండ్లో 10 శాతం ఓపెన్ స్పేస్ గానూ, మిగిలిన భూమిని పార్కింగ్, యుటిలిటీ కోసం కేటాయించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించిన పట్టాల తయారీ కసరత్తు కూడా దాదాపుగా పూర్తి అయ్యింది. ఆన్ లైన్ చేయటం, లబ్దిదారుల మ్యాపింగ్ కూడా కంప్లీట్ అయ్యింది. ఎల్లుండి పేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఘనంగా చేపట్టనుంది.

# ఎమ్మెల్యే వస్తున్నాడని గ్రామం ఖాళీ...

**తిరుపతి:**

గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యేలు గ్రామాల్లోకి వెళున్న సమయంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగేళ్లుగా సమస్యలు పరిష్కరించకపోగా..ఎవరైనా గ్రామం నుంచి వెళ్తే కనీసం పట్టించుకోలేదని ఇప్పుడు ఓట్ల కోసం వస్తారా అని చాలా గ్రామాల్లో నేతలు .. ఎమ్మెల్యేలు వచ్చినప్పుడు గ్రామాల్లో ఇళ్లకు తాళాలేసి వెళ్లిపోతున్నారు. తాజాగా పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు ఇలాంటి అనుభవమే ఎదురైంది. చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం శాసన సభ్యుడు ఎంఎస్ బాబుకుకు చేదు పూతలపట్టు మండలం పేట అగ్రహారంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు వెళ్లాలని షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. విషయం తెలిసిన గ్రామస్తులు ఇళ్లకు తాళాలేసి వెళ్లిపోయారు. అధికారులు, వాలంటీర్లు, మందీ మార్బాలంతో వెళ్లిన ఎమ్మెల్యేకు గ్రామంలో జనం కనిపించకపోవడంతో షాక్ కు గురయ్యారు. దీంతో బయటకు వెళ్లలేని ముసలి వాళ్లకు నవరత్నాల పాంప్లెట్లు ఇచ్చి. ..వచ్చే ఎన్నికల్లో మళ్లీ తనకే ఓటేయాలని కోరారు. ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు ఇలాంటి పరిస్థితి ఎదురు కావడం ఇదే మొదటి సారి కాదు. గత వారం క్రితం పూతలపట్టు మండలంలో నిర్వహించిన గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంకు అమ్మగారిపల్లెలోని ప్రజలు ఎమ్మెల్యేను తమ గ్రామంలోకి రావొద్దని అడ్డుకోవడంతో పాటుగా ఎమ్మెల్యేను నిలదీశారు.. గత నాలుగేళ్ళుగా ఎన్నడూ తన గ్రామంను పట్టించుకోకుండా ఎన్నికల తరుణంలో తమ గ్రామానికి రావడంపై మండిపడ్డారు.. తమ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు సైతం చేపట్టలేదని, కనీసం తమ గ్రామ ప్రజలు సమస్యల పరిష్కారం కోసం వచ్చినా పట్టించుకోని ఎమ్మెల్యే, తమ గ్రామాల్లో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంకు హాజరు కావడం విడ్డూరంగా ఉందన్నారు.. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్. బాబుపై ప్రజలు ఇలా వరుసగా ఆగ్రహం వ్యక్తం చేస్తూండటంత ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో హాట్ టాపిక్ గా మారింది.. తరచూ ఎంఎస్.బాబును ప్రజలు అడ్డుకోవడంపై జిల్లాలోని ఎమ్మెల్యే లతో పాటుగా,నాయకుకు, కార్యకర్తలు ఆయనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని చెప్పుకుంటున్నారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే పై సిరియస్ అయినట్లు తెలుస్తోంది.. ఎంఎస్.బాబును పిలిపించి మరి అగ్రహం వ్యక్తం చేసినట్లుగా చెబుతున్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల్ని పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించినట్లుగా చెబుతున్నారు.

# వారసులొస్తున్నారు...

**విజయవాడ:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు వారసులు రెడీ అవుతున్నారు. ఇందులో మొదటి వరుసలో నిలిచారు మచిలీపట్టణం శాసనసభ్యుడు పేర్ని నాని కుమారుడు పేర్ని కిట్టుఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పేర్ని నానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి దఫాలోనే మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత నుంచి పేర్ని నాని పేరు మారుమోగిపోయింది. ప్రభుత్వంపై వచ్చే విమర్శలకు కౌంటర్ ఇవ్వడంతో ఆయనతో ప్రత్యేక స్టైల్. ముఖ్యంగా పవన్ కల్యాణ్ చేసే ఆరోపణలకు వైసీపీ నుంచి మొదట కౌంటర్ ఇచ్చేది ఈయన. ఇలా ప్రతి పక్షాలపై ఒంటికాలిపై లేచే నానికి జగన్ వద్ద మంచి పేరు వచ్చింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో గుడివాడ శాసన సభ్యుడు కొడాలి నానితోపాటుగా పేర్ని నాని ద్వయం నడిచింది. మంత్రివర్గంలో స్థానం పోయినప్పటికీ విపక్షాలపై విమర్శ ఘాటు మాత్రం తగ్గించలేదు పేర్ని నాని. సీరియస్ ఇష్యూలో కూడా కాస్త వ్యంగ్యం జోడించి ఆయన చేసే విమర్శలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.
మంత్రివర్గంలో స్థానం కోల్పోయిన తర్వాత తర్వాత ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. 2024 ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని.. తన వారసుడికి టికెట్ ఇవ్వాలని జగన్ వద్ద ప్రస్తావించారు. మొదట్లో వారసుల ఎంట్రీకి నో చెప్పిన జగన్ తర్వాత ఓకే చెప్పినట్టు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. వారసుల ఎంట్రీపై వైసీపీ అధికారికంగా ఎలాంటి స్టేట్మెంట్ ఇవ్వకపోయినా నేతల మాత్రం తమ పని తాము చేసుకుని వెళ్లిపోతున్నారు. ఆ వరుసలో పేర్ని నాని ముందు ఉన్నారు. వారసుడి ఎంట్రీపై క్లారిటీ ఇచ్చేలా ఆయన మొన్న ఓ ప్రకటన చేశారు. సీఎం జగన్ సాక్షిగా రాజకీయాలకు స్వస్తి చెబుతున్నట్లుగా జనాలకు చెప్పేశారు. జగన్‌తో మరో సభలో పాల్గొంటానో లేదో కూడా తెలియదని కామెంట్ చేశారు. నాని కుమారుడు పేర్ని కిట్టు కూడా ఇప్పటికే రాజకీయాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించారని అంటున్నారు. రాజకీయాల్లో ఎలా నడుచుకోవాలనే దాని పై కుమారుడికి తండ్రి పేర్ని నాని ఓనమాలు కూడా దిద్దించటంతో పాటుగా, దూకుడుగా వెళ్లేందుకు అవసరమైన సలహాలు అందిచారట. ఇప్పటికే పేర్ని నాని పార్టీ పరంగా నిర్వహించే కార్యక్రమాలు, సమావేశాలకు కూడా కుమారుడిని పంపిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించిన సమయంలో కూడా పేర్ని నాని బయటే ఉండి తన కుమారుడిని లోపలికి పంపటం చర్చనీయాశంగా మారింది. అప్పుడే మీ నాన్న నీకు అన్ని బాధ్యతలను అప్పగించేస్తున్నారా అంటూ పార్టీ నేతలు సైతం పేర్ని కిట్టుతో నవ్వుతూ వ్యాఖ్యలు చేస్తున్నారని చెబుతున్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వారసుడికి బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రిగా కూడా పేర్ని నానికి పేరు వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తరఫున పేర్ని నాని పని చేశారు. అప్పుడు వైఎస్ఆర్‌తో ఆ తరువాత ముఖ్యమంత్రిగా పని చేసిన కిరణ్ కుమార్ రెడ్డితో, ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి హయాంలో నాని కీలకంగా వ్యవహరించారు. బందరు పోర్ట్ వ్యవహారం రాజకీయ దుమారాన్ని రాజేయటం, దానికి కౌంటర్ ఇచ్చే క్రమంలో పేర్ని నాని వార్తల్లో నిలిచారు.

# ఎండలకు అల్లాడుతున్న మూగజీవాలు

**తిరుపతి:**

తిరుపతి నగరంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర జూపార్కు ఆసియాలోనే అతి పెద్దది. దాదాపు 1,250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ జూపార్కులో.. మొత్తం 1145 రకాల జంతువులు, వివిధ రకాల పక్షులు, సర్పాలు ఉన్నాయి. సింహాల గర్జన, పులుల గాండ్రింపు, ఏనుగుల ఘీంకారాలు, పక్షులు కిలకిలరావాలు, బుస కొట్టే సర్పాలను ఇక్కడ చూడవచ్చు. నిత్యం వచ్చే సందర్శకులతో ఈ జూపార్క్ సందడిగా ఉంటుంది.ఇక్కడిదాకా బాగానే ఉన్నా.. తిరుపతి నగరంలో దంచి కొడుతున్న ఎండలు.. జంతువుల పాలిట శాపంగా మారాయి. వన్య ప్రాణులు అల్లాడి పోతున్నాయి. ఈ నేపథ్యంలో.. ఎస్వీ జూపార్కులో వన్య ప్రాణుల సంరక్షణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వన్య ప్రాణులు వేసవి తాపం కారణంగా అనారోగ్యానికి గురవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎన్ క్లోజర్స్‌పై గ్రీన్ మ్యాట్ కప్పి చల బరుస్తున్నారు. మూడు పూటలా నీటితో తడుపుతున్నారు. వన్య ప్రాణులు సంచరించే ప్రాంతాల్లో చల్లదనం ఉండేలా నీటి స్పింక్లర్స్ ఏర్పాటు చేశారు.ప్రాణులకు అందించే ఆహారంలోనూ మార్పులు చేశారు. కోతులు, ఎలుగుబంట్లు, ఏనుగులకు పుచ్చకాయలు, కీరదోస వంటి పండ్లను అందిస్తున్నారు. రోజుకు రెండు పూటలా.. గ్లూకోజ్‌ను ఇస్తూ.. నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. జూపార్కులో ఉన్న ఏనుగుల సంరక్షణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## టప్పాచబుత్రలో గ్యాస్ వాసనలు

### రాత్రంతా జాగారణ చేసిన ప్రజలు

**హైదరాబాద్**

హైదరాబాద్ వెస్ట్ జోన్ పరిధిలోని టప్పాచబుత్రలో అర్ధరాత్రి కలకలం రేగింది. ప్రమాదకరమైన వాసనలతో రాత్రంతా స్థానికులు ఇబ్బందులు పడ్డారు. పలువురు మహిళలు, చిన్నారులకు అస్వస్థతకు గురయ్యారు. టప్పాచబుత్ర, యూసుఫ్నగర్, కార్వాన్, నటరాజ్నగర్. మహేష్ కాలనీలో భయంతో రాత్రంతా స్థానికులు జాగారం చేసారు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ ప్రారంభించారు. గ్యాస్ లీక్ అవడంతో వాసన రావడంతో ప్రజలంతా రోడ్లపైకి వచ్చారు.

## అవినీతి ఫీల్డ్ అసిస్టెంట్లు మాకొద్దు..

**టెక్కలి**

నౌపడ పంచాయతీలో ఉపాధి హామీ పథకం లో జరిగిన అవినీతి అక్రమాలు పాల్పడడంతో నౌపడ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైసలు ఇచ్చిన వారికే క్షేత్ర సహాయకులు పనులు కల్పిస్తున్నారని వేలాది నౌపడ కార్మికులు ఉపాధి కల్పించుకోకపోవడంపై ఆందోళన చేశారు. అనంతరం నౌపడ గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేపట్టారు. క్షేత్రసహాయకులను నిర్బంధించారు. దాంతో వారు తప్పించుకున్నారు. క్షేత్ర సహాయకులు బొమ్మాళి రామారావు, నీలాపు ప్రసాద్ రెడ్డి లను పరుగులు పెట్టి వెంబడించారు. అనతరం సచివాలయం వద్ద ఆందోళన చేపెట్టారు.

## అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఖాదర్ భాష..



**డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ**

జిల్లా అడిషనల్ ఎస్పీ గా ఎస్.ఖాదర్ బాషా గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించి అనంతరం ఎస్పీ ఎస్.శ్రీధర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## మళ్లీ పెళ్లి సినిమా ఆపాలి

**హైదరాబాద్**

నటుడు నరేష్ మూడవ భార్య రమ్య రఘుపతి కూకట్ పల్లి ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. తన ప్రతిష్ట ను కించ పరిచేలా మళ్ళీ పెళ్లి సినిమా ఉంది. మళ్ళీ పెళ్లి సినిమా విడుదల ఆపాలి అంటు రమ్య రఘుపతి పిటిషన్ దాఖలు చేసారు. మళ్ళీ పెళ్లి సినిమా శుక్రవారం రిలీజ్ కానుంది. నరేష్ పవిత్ర లోకేష్ జంటగా నటించిన మళ్ళీ పెళ్లి, తన ప్రతిష్ట ను కించ పరిచేలా మళ్ళీ పెళ్లి సినిమా ఉందని ఆమె వాదన. మళ్ళీ పెళ్లి సినిమా విడుదల ఆపాలి అంటు రమ్య రఘుపతి పిటిషన్ దాఖలు చేసారు.

## ఎంతటి వారైనా సిబిఐ ముందు సమానులే

### ఎంపి జీవిఎల్

**విశాఖపట్నం**

భారతీయ జనతాపార్టీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు సంచల న కామెంట్స్ చేశారు. వైసీపీకి చెందిన ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ వ్యవహారం పై స్పందించారు.ఎంపీ అరెస్ట్ పై ఎక్కు వగా ఆలోచించాల్సిన అవసరం లేద న్నారు. రాష్ట్రంలో సవాలక్ష సమస్యలు ఉన్నాయని,ముందుగా వాటి గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నా రు.కేంద్రానికి సీబీఐతో సంబంధం ఉండని,కేంద్ర దర్యాప్తు సంస్థ తన పని తాను చేసుకుంటూ వెళుతుందని చెప్పారు.సరైన ఆధారాలు ఉంటే రంగంలోకి దిగుతుందని , పక్కా ప్రూఫ్స్ తో అరెస్ట్ చేస్తుందని తెలిపారు. అరెస్ట్ చేసే ముందు వాళ్లు ఏ పార్టీకి చెందిన వారని చూడరని అన్నారు జీవీఎల్ నరసింహా రావు.బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చాకే కేంద్ర దర్యాప్తు సంస్థలకు స్వేచ్ఛ లభించిందన్నారు జీవిఎల్

## పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ప్రారంభించాలి

**సూర్యాపేట**

పార్లమెంట్ భవనాన్ని ప్రధానమంత్రి మోడీ ప్రారంభించడం రాజ్యాంగ విరుద్ధమని ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం నాడు చింతలపాలెంలో జరిగిన ఒక కార్యక్రమంలలో అయన మాట్లాడారు. ఉత్తమ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 79 ప్రకారం ఉభయ సభలకు రాష్ట్రపతి చైర్ పర్సన్ గా వ్యవహరిస్తారు.కొత్త పార్లమెంట్ భవనం మోడీ ప్రారంభించడాన్ని వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రపతి చేతులు మీదుగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభిస్తే ప్రజాస్వామ్యానికి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి సార్ధకత ఉంటుందని అన్నారు.

## మీ ఇళ్లలో ఆడోళ్లు జాగ్రత్తగా ఉండండి

### భూమా అఖిలప్రియ వార్నింగ్

**కర్నూలు**

మీ ఇళ్లలో ఆడోళ్లు జాగ్రత్తగా ఉండండని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ వార్నింగ్ ఇచ్చారు. నేను అధారాలు లేకుండా మాట్లాడను. నిజాలు త్వరలో వెల్లడిస్తా. కండిషన్ మేరకు ఆమె నంద్యాల తాలుకా పోలీస్ స్టేషన్ కు వచ్చి సంతకం చేసారు. నేను ప్రెస్ మీట్ పెట్టీ ఆధారాలతో అనీ బయట పెడతానని అన్నారు.

# టీడీపీ మ్యానిఫెస్టో రెడీ....

**రాజమండ్రి :**

ఎన్నికలకు సమయం చాలానే ఉన్నప్పటికీ.. ముందు జాగ్రత్తగా మేనిఫెస్టోను సిద్ధం చేసుకుంటోంది తెలుగు దేశం పార్టీ. ఈ సంవత్సరం విజయదశమి పండగ రోజున మేనిఫెస్టోను రిలీజ్ చేసేందుకు కసరత్తులు చేస్తోంది. ప్రీ పోల్స్ వచ్చినా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మేనిఫెస్టోను రూపొందిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నిల్లో టీడీపీకి ఈ మేనిఫెస్టో అత్యంత కీలకంగా మారనుంది. వివిధ వర్గాల ప్రజలను తనవైపుకు తిప్పుకునేలా టీడీపీ మేనిఫెస్టోను రచిస్తోంది. పేదల సంక్షేమం, రైతులు, యువత లక్ష్యంగా మేనిఫెస్టో రూపకల్పన జరుగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుత ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో లోటుపాట్లపై టీడీపీ పూర్తి స్థాయిలో అధ్యయనం చేస్తోంది. ఎందుకంటే అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాలను ప్రజలకు మరింత మెరుగ్గా అందిం చాలని భావిస్తోంది. ఇప్పటికే అధికార పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొడుతూ.. అంతకు రెట్టింపు సంక్షేమ హామీని ఇస్తోంది టీడీపీ. తాజాగా రూపు దిద్దుకుంటున్న మేనిఫెస్టో సంక్షేమమే అజెండగా ఉంటుదని తెలుస్తోంది. రైతులు, యువతను లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళ్తున్న టీడీపీ.. మద్ధతు కూడగట్టుకునేందుకు రైతుల కోసం పలు పోరాటాలు చేస్తోంది. యువతకు కూడా మేనిఫెస్టోలో అధిక ప్రాధాన్యత కల్పిస్తోంది. గతంలో ఎన్నికల ముందు నిరుద్యోగులకు టీడీపీ ప్రభుత్వం నిరుద్యోగ భృతిని చెల్లించింది. ఈ పథకాన్ని మెరుగుపరచడంతో పాటు పూర్తి స్థాయిలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ఇవ్వాలన్న ఆలోచనలో ఉంది.పేద వర్గాలు ఉన్నత స్థాయికి చేరుకునేలా టీడీపీ ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తోంది. రాష్ట్రంలోని పేద ప్రజల పరిస్థితి మెరుగయ్యేందుకు ఆర్థిక స్వావలంబన లభించే స్కీమ్‌లకు శ్రీకారం చుట్టనుంది. మహిళలకు కూడా మేనిఫెస్టోలో పెద్దపీట వేస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగు పెన్షన్లలో భారీ మార్పులతో పాటు సామాజిక భద్రత పెన్షన్ల విషయంలో కూడా తెలుగు దేశం పార్టీ కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలోనే టీడీపీ రూపొందిస్తున్న మేనిఫెస్టో అత్యంత కీలకంగా మారబోతోందని రాజకీయ వర్గాలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

# టీ కాంగ్రెస్ లో కోవర్టుల వ్యవహారమా..?

**హైదరాబాద్:**

టి కాంగ్రెస్‌లో కోవర్టుల వ్యవహారం మళ్లీ తెర మీదకు వచ్చింది. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న రెండో రోజే.. ఈ విషయంలో సీరియస్‌గా స్పందించారు. పార్టీలో ఉన్న కోవర్టులు వెంటనే బయటికి వెళ్లిపోవాలని వార్నింగ్ ఇచ్చారాయన. అప్పట్లో ఆ కామెంట్స్ పెద్ద ఎత్తున దుమారం రేపాయి. వాళ్ళెవరో తేల్చమని జగ్గారెడ్డి లాంటి నాయకులు డిమాండ్ చేశారు. సొంత పార్టీ నేతలను డ్యామేజ్ చేస్తావా అంటూ మరికొందరు చిర్రు బుర్రులాడారు. ఆ తర్వాత వ్యవహారం సద్దుమణిగింది. తాజాగా గాంధీభవన్ మీటింగ్‌లో కోవర్టుల అంశాన్ని మళ్లీ ప్రస్తావించారు రేవంత్. అయితే ఈసారి మాత్రం పార్టీలో అలాంటి వాళ్ళు ఎవరూ లేరని ప్రకటన చేశారు . అంటే.. దీని అర్థం ఏంటి? అన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది. తాను పీసీసీ ప్రెసిడెంట్ అయ్యాక కోవర్ట్‌లంతా పార్టీ నుంచి వెళ్ళిపోయారనా? లేక వెళ్ళిన వాళ్ళలో అలాంటి వారు ఉన్నారనా? అన్న డౌట్స్ పెరుగుతున్నాయి. .సాధారణంగా రేవంత్‌రెడ్డి తాను చేసిన ఆరోపణలపై మెట్టు దిగరు. కానీ ఇటీవల ఆయన దిగే పనిలోనే ఉన్నారు. కోవర్టుల విషయంలో కూడా అలాగే ఒక మెట్టు దిగినట్టు చెబుతున్నారు. తన కామెంట్స్‌ని పార్టీలో కొంతమంది నాయకులు ఉద్దేశ్యపూర్వకంగానే వివాదం చేస్తున్నారన్నది రేవంత్ అభిప్రాయం అట. ఎన్నికలు కూడా దగ్గర పడుతున్నందున నాయకులు అందర్నీ కలుపుకొని పోవాలన్న ఆలోచనలో భాగమే తాజా ప్రకటన అని చెబుతున్నారు. మరోవైపు తెలంగాణలో పార్టీని ప్రియాంక గాంధీనే నేరుగా పర్యవేక్షించబోతున్నారు. దీంతో ఇష్టం ఉన్నా? లేకున్నా?అందర్నీ కలుపుకుని పోవాల్సిన బాధ్యత పీసీసీ అధ్యక్షుడి మీద ఉంటుంది. అందుకే ఆయనలో మార్పు వచ్చిందన్న మరో వాదన కూడా ఉంది. అయితే ఇప్పుడు మిగతా నాయకులు కలిసి వస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది. కలవని వారిని సైతం బుజ్జగించుకుని వెంటబెట్టుకోవాల్సిన బాధ్యత నాయకత్వం మీదే ఉంటుం దన్నది మెజార్టీ నేతల అభిప్రాయం. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ కాంగ్రెస్ నాయకుల మధ్య సమన్వయ లోపం అనేది తెరమీదకు వచ్చింది. పార్టీలో నాయకులంతా కలిసి పని చేస్తే గెలుపు పెద్ద సమస్య కాదు అనేది కర్ణాటకలో తేలిపోయింది. నాయకులు మధ్య అభిప్రాయ భేదాలు ఎలా ఉన్నా పార్టీని గెలిపించే విషయంలో అందరూ ఏకం కావాలి అన్నది మౌలికమైన అంశం. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ నాయకులంతా ఐక్యతా రాగమే ఆలపిస్తున్నారు. ఇలాంటి సమయంలో పీసీసీ చీఫ్ తన పాత శైలిలోనే ఉంటే ఇబ్బందులు తప్పవు. అందుకే ఆయన పంతం వీడి దిగి వస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి గాంధీ భవన్ వర్గాలు. దీనికి తోడు పార్టీలో ఒకరిద్దరు సీనియర్ నేతలు రేవంత్ మాటల్ని, వాటితో వచ్చే సమస్యలను అధిష్టానం దగ్గర భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారనేది ఆయన సన్నిహితుల అంచనా. అలాంటి వారికి అవకాశం ఇవ్వడం ఎందుకన్న ఆలోచనతోనే పీసీసీ ప్రెసిడెంట్ వైఖరి మార్చుకున్నారట. మొత్తంగా కర్ణాటక ఫలితాల తర్వాత తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త వాతావరణం కనిపిస్తోంది.

# అందరి నోట ముఖరా గ్రామమే

**అదిలాబాద్ :**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకోనుంది. స్వరాష్ట్రంలో సాధించిన విజయాలు చాలానే ఉన్నాయి. దశాబ్ది ఉత్సవాల పేరిట వేడుకలు జరిపేందుకు ప్రభుత్వం కూడా ఏర్పాట్లు చేస్తోంది. ఓ ఊరు మాత్రం ముందుగానే సంబురాలు షురూ అయ్యాయి. పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముఖరా గ్రామంలో ఇప్పుడు వార్తల్లో నిలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మంచి ఫలితాలు సాధించడమే కాదు వాటిని కృతజ్ఞత చెప్పడం కూడా ముఖ్యమే అంటున్నారు అక్కడి ప్రజలు. రాష్ట్ర సాకారమై స్వరాష్ట్ర పాలనలో సాధించిన విజయాలతో పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు గ్రామస్థులు. పొలాల్లో ఊరి పొలిమేరల్లో హోర్డింగ్స్ పెట్టారు. పదేళ్ల పాలనలో సాధించిన విజయాలు అంటూ సందేశం ఇస్తున్నారు. నాటి పాలనలో ఉన్న తీరును, నేటి పాలనలో ఉన్న పరిస్థితిని వివరిస్తూ తేడా క్లియర్‌గా తెలిసేలా ఫ్లెక్సీలు పెట్టారు. అందులోనే ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రైతు బంధు ద్వార మంచి ఫలితాలు సాధించామంటున్నారు. నాడు తాగు నీటి కోసం కిలోమీటర్లు నడిచి వెళ్లి నీళ్లు తెచ్చుకునే వాళ్లమని నేడు ఇంటికే కుళాయి నీళ్లు వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. చెరువులకు పునర్జీవనం వచ్చి పల్లెలు జీవం పోసుకున్నాయని కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు ముఖరా పల్లె వాసులు. పల్లెవాసులు ఆనందంతో వేసిన ఫ్లెక్సీలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. మంత్రి కేటీఆర్ సహా చాలా మంది బీఆర్ఎస్ నాయకులు దీన్ని రీట్వీట్ చేస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 10వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న వేళ అవతరణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన లోగోను ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులతో కలిసి సీఎం కేసీఆర్ ఈ లోగోను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో లోగోను రూపొందించారు. నీటి పారుదల ప్రాజెక్ట్ లు, మిషన్ భగీరథ, వ్యవసాయానికి ఫ్రీ కరెంటు, రైతుబంధు, కొత్త సచివా లయం, అంబేడ్కర్ విగ్రహం, అమరుల స్మారక జ్యోతి, యాదాద్రి ఆలయం, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, టీ హబ్, పాలపిట్ట, బోనాలు, బతుకమ్మ లాంటివాటికి లోగోలో స్థానం కల్పించారు.

# డింపుల్ పై తప్పుడు కేసు పెట్టారు

**హైదరాబాద్**

హీరోయిన్ డింపుల్ హయతి, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ కార్ పార్కింగ్ వివాదం పై డింపుల్ తరుపు న్యాయవాది పాల్ సత్యనారాయణ ప్రెస్ మీట్ నిర్వహించారు. డింపుల్ పై తప్పుడు కంప్లెట్ చేసారు. డీసీపీ కార్ కవర్ తీసేసారు..అని ఎఫ్ ఐ ఆర్ లో పెట్టారు. డింపుల్ తొలగించినట్టు ఫుటేజ్ బయట పెట్టండని అయన అన్నారు. డిసిపి రాహుల్ హెగ్డే అబద్దాలు ఆడుతున్నాడు. తన డ్రైవర్ ను కాపాడుకునేనేందుకు ఇదంతా చేస్తున్నాడు. డ్రైవర్ ఎందుకు బయటకు రావడం లేదని అయన ప్రశ్నించారు. ట్రాఫిక్ ఇన్సపెక్టర్స్, ట్రాఫిక్ పోలీసులు బ్రిక్స్ తీసుకొచ్చి పార్కింగ్ లో పెట్టారు. తప్పును కవర్ చేసేందుకు ఇదంతా చేస్తున్నారు. గవర్నమెంట్ కార్ కు ఎవరు కవర్ పెట్టారు. డీసీపీ బిహేవియర్ బాగాలేక నే డింపుల్ గతం లో వార్నింగ్ ఇచ్చింది. ఇదంతా తట్టుకొలేకనే తప్పుడు కేసు పెట్టారు. డిసిపి కి బాధ్యత తగ్గట్టు పని చేయడం లేదు. ఇదంతా ఫాల్స్ అలిగేషన్స్, ఫ్యాబ్రికేటెడ్ స్టోరీ అని అన్నారు.
41ఏ సెక్షన్ కింద కేసు ఉంది. హీరోయిన్ ఇంట్లో కి ఎవరో తెలియకుండా వ్యక్తులు వస్తున్నారు. బయట కు వెళ్ళడానికి డింపుల్ భయపడుతుంది. వివిధ నంబర్ల నుండి కాల్స్ వస్తునాయి. డిసిపి , డ్రైవర్ పైన న్యాయ పరమైన యాక్షన్ తీసుకుంటాం. డింపుల్ కంప్లైంట్ పెడితే తీసుకోవడం లేదని అయన అన్నారు.

# అందరి చూపు ఖమ్మం వైపే

**ఖమ్మం:**

తెలంగాణ రాజకీయాలు ఒక ఎత్తు అయితే.. ఉమ్మడి ఖమ్మం జిల్లా పాలిటిక్స్‌ది మరో తీరు. అన్ని పార్టీల సమాహారంగా ఉంటుంది జిల్లా రాజకీయ ముఖచిత్రం. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా.. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కీలక విపక్ష నేతలను గెలిపించిన చరిత్ర ఉంది.. ఆ చరిత్ర 2018 వరకు కొనసాగింది కూడా. తొలుత ఈ జిల్లాలో ఎర్రజెండాలదే హవా. తర్వాత కాంగ్రెస్ బలం పెరిగింది. ఎన్టీఆర్ టీడీపీ పెట్టాక సమీకరణాలు మారాయి. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసినా.. గత రెండు ఎన్నికల్లో గులాబీ పార్టీ అధికారంలోకి వచ్చినా.. అధికారపక్షానికి మాత్రం జిల్లా చిక్కలేదు. రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒక్కో సీటే గెల్చుకుంది గులాబీపార్టీ. ఈ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ గణనీయంగానే సీట్లు సంపాదించింది. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు గులాబీ గూటికి చేరుకున్నా.. అధికారపార్టీ బలం పెరిగినట్టు కనిపిస్తున్నా.. ఈ ఏడాది జరిగే ఎన్నికల్లో ఏం జరుగుతుందన్నదే ప్రశ్న.ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చుట్టూ తిరుగుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి వేటు పడ్డాక.. ఆత్మీయ సమ్మేళనాలతో వేడిపుట్టిస్తున్నారు పొంగులేటి. ఆయన ఏ పార్టీకి వెళ్లితే.. ఆపార్టీకి ఉమ్మడి జిల్లాలో మొగ్గ ఉంటుందనే ప్రచారం నడుస్తోంది. ఈ వాదనతో అధికార పక్షం తీవ్రంగా విభేదిస్తోంది. కానీ.. పొంగులేటివైపు చాలా ఆశగా చూస్తున్నాయి కాంగ్రెస్, బీజేపీలు. ఇప్పటికే రాహుల్ గాంధీ దూతలు పొంగులేటితో మాట్లాడారు. బీజేపీ నేతలు స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి మాటలు కలిపారు. కానీ.. పొంగులేటి క్లారిటీ ఇవ్వడం లేదు. కర్నాటక ఎన్నికల ఫలితాలతో ఏదో ఒకటి డిసైడ్ చేద్దామని అనుకున్నా.. మాజీ ఎంపీ పునరాలోచనలో పడ్డారన్నది కొందరి అభిప్రాయం. పొంగులేటి మాత్రం చాలా ఉత్సాహంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వనని ఓపెన్ ఛాలెంజ్ చేశారు కూడా షర్మిల సైతం ఉమ్మడి ఖమ్మం జిల్లాపైనే ఎక్కువ ఆశలు పెట్టుకున్నారు. షర్మిల స్వయంగా పాలేరు నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. పార్టీ ఆరంభ సభ కూడా ఖమ్మంలోనే నిర్వహించి.. జిల్లాపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టినట్టు అప్పుడే చెప్పకనే చెప్పారు షర్మిల. జిల్లాలో పూర్వ వైభవం సాధించాలని చూస్తున్న లెఫ్ట్‌పార్టీలు అధికారపక్షం బీఆర్ఎస్‌తో జత కట్టాయి. పొత్తులో రెండు మూడు సీట్లలో పోటీ చేసి చట్ట సభల్లో మళ్లీ తమ వాణి వినిపించాలనే పట్టుదలతో ఉన్నాయి వామపక్షాలు. ప్రధానపార్టీలకు తోడు ప్రభుత్వ సర్వీసులో ఉన్న కొందరు అధికారులు సైతం ఖమ్మం జిల్లావైపే చూస్తున్నారు. హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు కొత్తగూడెంలో పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. ప్రభుత్వ అధికారిగా ఉంటూనే మధ్య మధ్యలో పొలిటికల్ డైలాగులు వల్లెవేస్తున్నారు. ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటి చిత్రాలు ఇంకా వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ప్రధాన పార్టీలు ఒకవైపు.. బలం చాటుకునే ప్రయత్నంలో పొంగులేటి.. బోణీ కొట్టాలని వైఎస్సార్టీపీ.. ఎర్ర జెండాను రెపరెపలాడించాలని కామ్రేడ్లు ఇలా ఖమ్మం గుమ్మాన్ని తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి అగ్రభాగాన నిలబెడుతున్నారు.

# హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి టూర్

## ప్యాకేజీని ప్రకటించిన తెలంగాణ టూరిజం

**హైదరాబాద్ :**

తెలంగాణ టూరిజం మీకోసం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. హైదరాబాద్ నుంచి కాళేశ్వరం ఒక రోజు టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు పూర్తి వివరాలను ప్రకటించింది. తెలంగాణ టూరిజం అధికారిక వెబ్‌సైట్‌లో ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి వివరాలు ఉన్నాయి.కాళేశ్వరం ప్యాకేజీ టూర్ పేరుతో తెలంగాణ టూరిజం ఈ టూర్ ప్యాకేజీని అందిస్తోండగా.. ప్రతి శనివారం, ఆదివారం ఈ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీలో రామలింగేశ్వర స్వామి దేవాలయం మేడిగడ్డ బ్యారేజీ,కనేపల్లి పంప్ హౌజ్ కాళేశ్వర ఆలయంతదితర పర్యాటక ప్రాంతాలు సందర్శించవచ్చు.



కాళేశ్వరం ప్రయాణం సాగుతుంది ఇలా
ప్రతి శనివారం, ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు బయలుదేరితే వరంగల్‌లోని హరిత కాకతీయ హోటల్‌కు 8 గంటలకు చేరుకుంటారు. బ్రేక్‌ఫాస్ట్ తర్వాత రామప్పలో రామలింగేశ్వర స్వామి ఆలయ దర్శనం ఉంటుంది. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజీ కనేపల్లి పంప్ హౌజ్ సందర్శిస్తారు. అక్కడనుంచి సాయంత్రం 4 గంటలకు కాళేశ్వర ఆలయ దర్శనంఉంటుంది. ఆ తర్వాత తిరుగు ప్రయాణం మొదలవుతుంది. రాత్రి 11 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. దీంతో టూర్ ముగుస్తుంది.హైదరాబాద్ టూ కాళేశ్వరం టూర్ ప్యాకేజీ ధర। పెద్దలకు రూ.1850, పిల్లలు (5 నుంచి 12సంవత్సరాలు) రూ.1490 చెల్లించాల్సి ఉంటుంది. ఇక టూర్ ప్యాకేజీలో బస్సు టికెట్లు, దర్శనం, హోటల్‌లో వసతి, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ కవర్ అవుతాయి.

# అమ్మో ..స్పీకర్ పదవా..మాకొద్దు

**కర్ణాటకలో వెలుగు చూసిన ఉదంతం..**

**దేశవ్యాప్తంగా చర్చ**

**బెంగళూర్ :**

దేశంలో రాజకీయాలకు–సెంటిమెంటుకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. నాయకులు అయినా.. పార్టీలైనా సెంటిమెంటుకు ప్రాధాన్యం ఇస్తుంటారు. అలానే సెంటిమెంటు చూసుకునే పదవులు ఇస్తారు.. చేపడతారు కూడా.ఇప్పుడు కర్ణాటకలో వెలుగు చూసిన ఒక ఉదంతం.. దేశవ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. కర్నాటకలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిన విషయం తెలిసిందే.దీంతో ఇటీవల ప్రభుత్వం కూడా ఏర్పాటైంది.అయితే రాజ్యాంగం ప్రకారం.. అసెంబ్లీకి స్పీకర్ను ఎన్నుకోవాల్సి ఉంది. ఇది రాజ్యాంగ విధి కూడా. అయితే.. ఇక్కడ చిత్రంగా 136 మంది ఎమ్మెల్యేలు ఉన్నా.. కొందరు మంత్రులుగా పీఠాలు పొందిన మిగిలిన వారిలో ఒక్కరంటే ఒక్కరు కూడా ఈ పదవిని స్వీకరించేందుకు ముందుకు రాలేదు. అధ్యక్షా అనిపించుకోండి.. అని కాంగ్రెస్ ఆఫర్ ఇస్తే.. మాకొద్దంటే.. మాకొద్దంటూ నాయకులు తప్పించుకున్నారు. దీనికికారణం సెంటిమెంటు. స్పీకర్ పదవిని స్వీకరించేందుకు ఒక్క



కర్నాటకలోనే కాదు.. ఏపీ తెలంగాణ తమిళనాడు కేరళ హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో నూ అధికార పక్షం నాయకులు వెనుకంజ వేస్తున్నారు.దీనికి కారణం స్పీకర్లు గా చేసిన వారు తదుపరి ఎన్నికల్లో విజయం దక్కించుకోలేక పోవడమే. ఏపీ లోనూ.. ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్గా చేసిన యనమల రామకృష్ణుడు మళ్లీ గెలవలేదు. ప్రతిభా భారతి మళ్లీ గెలవలేదు. కేఆర్ సురేష్రెడ్డి నాదెండ్ల మనోహర్ కూడా పరాజయం పాలయ్యారు.తెలంగాణలోనూ.. స్పీకర్గా చేసిన మధుసూదనాచారి మళ్లీ గెలవలేదు. హిమాచల్ ప్రదేశ్లో ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో స్పీకర్ ఓడిపోయారు. తమిళనాడులోనూ అలానే జరిగింది. కేరళలోనూ ఓడిపోయారు.దీంతో స్పీకర్ పదవి అంటే.. సెంటిమెంటుగా మారిపోయింది. ఇక తాజా విషయానికి వస్తే.. కన్నడ శాసన సభకు 9 సార్లు ఎన్నికైన మాజీ మంత్రి ఆర్వీ దేశ్పాండే ఏడుసార్లు ఎన్నికైన మాజీ మంత్రి టీబీ జయచంద్ర స్పీకర్ పదవిని స్వీకరించడానికి ససేమిరా అన్నారు.దీంతో కాంగ్రెస్ పెద్దలు ఎట్టకేలకు దక్షిణ కన్నడ జిల్లాకు చెందిన నేత మాజీ మంత్రి యూటీ ఖాదర్ను ఒప్పించారు. అది కూడా రెండున్నరేళ్ల తర్వాత మంత్రి పదవిని ఇస్తామని ఒప్పందం చేసుకున్నారు.ఒకవేళ వచ్చే ఎన్నికల్లో ఓడిపోతే.. అప్పుడు ఎమ్మెల్సీని చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఎట్టకేలకు ఖాదర్ స్పీకర్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. స్పీకర్ పదవికి ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో బుధవారం జరిగే ఎన్నికల్లో ఏకగ్రీవం ఖాయమైంది.

# తెలంగాణలో మహిళా ఓటర్లే కీలకం

**హైదరాబాద్:**



తెలంగాణ ఉద్యమంలో మహిళలు కీలక పాత్ర పోషించారు. ప్రజా సంఘాలు మొదలుకొని సబ్బండ వర్గాల మహిళామణులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా ముందుండి ఉద్యమించారు. ఎన్నో ఆశలతో తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు ఆశించిన మేరకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని చెప్పవచ్చు. మహిళలకు ఒకటి అర పథకాలు ప్రవేశపెట్టి కేసీఆర్ ప్రభుత్వం చేతులు దులుపుకుంటోంది. బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబానికి మాత్రమే బంగారం అయ్యిందనే విమర్శలు మహిళా రంగంలో కూడా కనిపిస్తోంది. తెలంగాణ జాగృతి, బతుకమ్మ పేరిట క్రియాశీలకంగా వ్యవహరించిన కేసీఆర్ కుమార్తె కవితకు మాత్రమే ప్రత్యేక రాష్ట్రంలో ప్రాధాన్యత లభించింది. కవిత 2019 ఎన్నికల్లో ఎంపీగా ఓడిపోవడంతో ఆమెకు అధికారిక హోదా తగ్గకుండా ఉండేందుకు వెంటనే ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత అంటే కవిత మాత్రమే అనే వ్యవహారంగా పరిస్థితులు మారిపోయాయి. రాష్ట్ర రాజకీయాలలోనే కాకుండా లిక్కర్ స్కాం వ్యవహారంతో దేశవ్యాప్తంగా కూడా కవిత పేరు మార్మోగిపోయింది. ఈ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత జాతీయ స్థాయిలో సానుభూతి పొందాలనే వ్యూహంతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అంశాన్ని ఢిల్లీ వేదికగా లేవనెత్తి హడావుడి చేశారు. తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ముందుగా రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లో 33 శాతం రిజర్వేషన్లను కల్పించి దేశానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్లు రావడంతో కవితతో పాటు బీఆర్ఎస్ కూడా వెనుకంజ వేశాయి. 2014లో మొదటి తెలంగాణ ప్రభుత్వం కేబినెట్‌లో ఒక మహిళకు కూడా చోటు దక్కకపోవడం చూస్తే నారీలోకంపై కేసీఆర్ ప్రభుత్వానికి ఉన్న వివక్ష ఎంటో అర్థం అవుతోంది. మహిళలకు రాష్ట్ర కేబినెట్‌లో స్థానం ఇవ్వకపోవడంపై ఒక ప్రతిపక్ష మహిళా ప్రజాప్రతినిధి ఉన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో దావా వేయడం అప్పట్లో సంచలనం రేపింది. దీంతో రెండో మారు ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులిచ్చారు. తెలంగాణ ఓటర్లలో 48 శాతం మహిళలున్నా శాసనసభలో వారి ప్రాతినిధ్యం మాత్రం కేవలం 5 శాతమే ఉండడం దురదృష్టకరం. 2014లో 7.56 శాతంగా ఉన్న మహిళల ప్రాతినిధ్యం 2018లో తగ్గింది. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పద్మాదేవేందర్ రెడ్డి, గొంగిడి సునీత, రేఖా నాయక్ గెలవగా, కాంగ్రెస్ నుంచి గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డి, హరిప్రియా నాయక్ బీఆర్ఎస్‌లో చేరారు. సీతక్క మాత్రం కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నారు. మిగిలిన పార్టీల నుంచి ఒక్క మహిళ కూడా అసెంబ్లీలో అడుగుపెట్టలేదు. 2018 ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగిన బీఆర్ఎస్ నుంచి కేవలం నలుగురు మహిళలకే టికెట్లు కేటాయించారు. ప్రజాకూటమిలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ 100 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టగా, ఇందులో 11 సీట్లే మహిళలకు ఇచ్చింది. టీడీపీ 13 స్థానాల్లో ఒక స్థానాన్ని మహిళకు ఇచ్చింది. బీజేపీ 14 స్థానాలను, సీపీఎం నేతృత్వంలోని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ 10 స్థానాలను, టీజేఎస్, సీపీఐలు ఒక్కో స్థానాన్ని మహిళలకు కేటాయించాయి. ఎంఐఎం ఒక్క మహిళకు కూడా టికెట్ ఇవ్వలేదు. చట్టసభలో 5 శాతం ప్రాతినిధ్యంతో 48 శాతం మహిళా ఓటర్ల సమస్యలపై మహిళా ప్రజాప్రతినిధులు ఏం పోరాడగలరు? తమకు ఎక్కువ సీట్లు ఇవ్వమని అడగలేని సంక్లిష్ట పరిస్థితులను మహిళా నాయకులు ఎదుర్కొంటున్నారు. 'మహిళలు ఎన్నికల్లో గెలువలేరు. రాజకీయం చేయలేర'ని పార్టీలు భావించడమే దీనికి ప్రధాన కారణం. ఎన్నికల్లో ప్రతి సీటూ ముఖ్యమే కాబట్టి, మహిళలకు సీట్లు ఇచ్చే విషయంలో పార్టీలు ఆచితూచి వ్యవహరిస్తుంటాయి. అయితే, సీట్ల విషయంలో మహిళలు వద్దు గానీ, ఓట్లు దగ్గరకు వచ్చేసరికి మాత్రం రాజకీయ పార్టీలకు మహిళలు కావాలి. ఇటీవల మహిళా ఓటర్ల తీరులో మార్పు వస్తున్నట్లు తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. రాబోయే ఎన్నికల్లో పార్టీల అంచనాలకు మించి మహిళల ఓటింగ్ సరళి ఉండబోతుందని, మహిళలను తమవైపు తిప్పుకున్న పార్టీదే విజయమని కర్ణాటక అసెంబ్లీ ఫలితాలు సంకేతాలు ఇచ్చాయి. పీపుల్స్ పల్స్ సంస్థ గత డిసెంబర్ నుంచి మూడు పర్యాయాల్లో కర్ణాటక వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలలో మహిళలు కాంగ్రెస్ వైపు నిలబడ్డారని స్పష్టంగా తేలింది. బీజేపీతో పోలిస్తే దాదాపు 10 శాతం మంది మహిళలు అధికంగా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవడమే ఆ పార్టీ అఖండ విజయానికి దారులు వేసింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ధరల పెరుగుదల పెద్ద సమస్యగా ఉంది. గత కొన్నేళ్లుగా ఆదాయం పెరగకుండా, ధరల పెరగడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ సమస్యపై మహిళలు మాత్రమే సరిగ్గా స్పందించగలరు. మన దేశ సంస్కృతిలో ఇంటిని నడిపే పాత్ర ప్రధానంగా మహిళదే కావడం దీనికి కారణం. వంట గ్యాస్ మొదలుకొని బియ్యం, పప్పు, ఉప్పు, కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మహిళలు సీరియస్‌గా తీసుకుంటున్న ఈ ధరల పెరుగుదల చుట్టే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టో తయారు చేసి, వారి మనసు గెలుచుకోగలిగింది. కాంగ్రెస్ ప్రకటించిన ఐదు హామీలల్లో నాలుగు మహిళలను లక్ష్యంగా చేసుకొని రూపొందించడమే దీనికి నిదర్శనం!

# కంగ్రాట్స్ మోడీజీ

**విజయవాడ :**

నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవంపై దేశ వ్యాప్తంగా రాజకీయం జరుగుతోంది. రాష్ట్రపతి చేతుల మీదుగా కాకుండా ప్రధాని మోదీ పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని.. తాము ఈ కార్యక్రమాన్ని బాయ్ కాట్ చేస్తున్నామని 19 విపక్ష పార్టీలు బుధవారం స్పష్టం చేశాయి. ఈ క్రమంలో ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నూతన పార్లమెంట్ భవనం ప్రారంభానికి వైసీపీ హాజరు అవుతుందని స్పష్టం చేశారు. ఇటీవల నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని జాతికి అంకితం చేయనున్న ప్రధాని నరేంద్ర మోదీకి జగన్ అభినందనలు తెలిపారు. తాము మహత్తర ఘట్టానికి హాజరవుతామని ట్వీట్ ద్వారా వెల్లడించారు. 'కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించి జాతికి అంకితం చేస్తున్న ప్రధాని మోదీకి అభినందనలు. పార్లమెంటు అంటే ప్రజాస్వామ్యానికి దేవాలయం. దేశ ఆత్మను పార్లమెంట్ ప్రతిబింబిస్తుంది. అది మన దేశ ప్రజలతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు చెందినది. ఇలాంటి పార్లమెంట్ భవనం ప్రారంభాన్ని బహిష్కరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తి అనిపించుకోదు. రాజకీయంగా పార్టీలు తమ అభిప్రాయాలను పక్కనపెట్టి, ఈ అపురూప ఘట్టానికి హాజరు కావాలని కోరుతున్నాను. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఈ చారిత్రక కార్యక్రమానికి మా పార్టీ (వైసీపీ) హాజరవుతుంది" అని సీఎం జగన్ ట్వీట్ చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో నూతన పార్లమెంట్ భవనం ప్రారంభించాలని 19 విపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల సూచనను పాటించడం లేదు. దాంతో ప్రజాస్వామ్యానికి చోటు లేని కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామని ఈ విపక్ష పార్టీలు ప్రకటించాయి. కాంగ్రెస్, డీఎంకే, ఆప్, శివసేన (యూబీటీ), సమాజ్‌వాదీ పార్టీ, సీపీఐ, జార్ఖాండ్ ముక్తి మోర్చా, కేరళ కాంగ్రెస్ (మణి), విడుదలై చిరుతైగళ్ కట్చి, రాష్ట్రీయ లోక్ దళ్, తృణమూల్ కాంగ్రెస్, జనతాదళ్ (యునైటెడ్), ఎన్‌సీపీ, సీపీఎం, ఆర్జేడీ, ఇండియన్ యూనయన్ ముస్లిం లీగ్, నేషనల్ కాన్ఫరెన్స్, రివల్యూషరీ సోషలిస్ట్ పార్టీ, ఎండీఎంకే ఈ కార్యక్రమాన్ని బహిష్కరించిన జాబితాలో ఉన్నాయి. విపక్ష పార్టీలతో కలవని బీఆర్ఎస్, ఈవెంట్ కు డుమ్మా కొడుతుందా? నూతన పార్లమెంట్ భవనం ప్రారంభం మే 28న ప్రధాని మోదీ చేతుల మీదుగా జరగనుంది. ఈ ఈవెంట్ ను 19 విపక్ష పార్టీలు బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించగా.. ఈ జాబితాలో భారత రాష్ట్ర సమితి (ఃఖీా) లేదు. దీంతో కొత్త పార్లమెంట్ ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ వెళ్తుందా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. తాము ఈ కార్యక్రమానికి హాజరు అవుతున్నట్లు అధికారికంగా బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటనలు చేయలేదు.

# కేసీఆర్ వ్యూహాత్మక మౌనం

**హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని భారత రాష్ట్ర సమితిగా మార్చేసి జాతీయ రాజకీయాలు ప్రారంభించిన కేసీఆర్.. జాతీయ అంశాలపై మాత్రం పూర్తి సైలెంట్ గా ఉంటున్నారు. విపక్ష కూటముల సమావేశాల్లో పాలు పంచుకోవడం లేదు. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలకు మద్దతు కూడా ప్రకటించలేదు. గత మూడు, నాలుగు రోజులుగా చాలా అంశాలపై బీజేపీపై పోరాడుతున్న నేతలంతా ప్రకటనలు చేస్తున్నారు. కానీ కేసీఆర్ మాత్రం నోరు తెరవడం లేదు. చివరికి ఆప్తమిత్రుడు కేజ్రీవాల్‌కు సమస్య వచ్చినా మద్దతుగా ఒక్క ప్రకటన చేయలేదు.

ఢిల్లీ ప్రభుత్వ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై పట్టు కోసం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు వివిధ పార్టీలు సంఘిభావం తెలిపాయి. ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్షాలు ప్రకటనలు చేస్తున్నాయి. ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను గుంజుకుంటూ కేంద్రం జారీ చేసిన ఆర్డినెన్స్‌పై పోరును జాతి పోరాటంగా చెబుతున్న అరవింద్ కేజ్రీవాల్ అందర్నీ కలిసి రావాలని కోరుతున్నారు. ది కేవలం తమ పోరాటమే కాదని ఇది దేశవ్యాప్త పోరాటమంటున్నారు. మమతా బెనర్జీ కేజ్రీవాల్ ను కలిసి మరీ సంఘిభావం తెలిపారు. అయితే ఆప్తమిత్రుడైన కేసీఆర్ మాత్రం కనీసం కేజ్రీవాల్‌కు సంఘిభావం చెప్పలేదు. ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఒక్క ప్రకటనా చేయలేదు. మే 28న ప్రధాని మోడీ కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడాన్ని విపక్ష నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వాధినేత.. శాసనసభకు అధిపతి కాదని.. మోడీ పార్లమెంటును ఎందుకు ప్రారంభించాలని అన్ని విపక్ష పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. మే 28న ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారని.. లోక్‌సభ సెక్రటేరియట్ వెల్లడించింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రధాని మోడీని కలిసి కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాల్సిందిగా ఆహ్వానించారు. అయితే ఇది సంప్రదాయాలకు విరుద్ధమని రాష్ట్రపతి ప్రారంభించాలని కాంగ్రెస్, తృణమూల్, మజ్లిస్ సహా అన్ని విపక్ష పార్టీలు అంటున్నాయి. కానీ కేసీఆర్ మాత్రం నోరు మెదపడం లేదు. మరో వైపు కర్ణాటకలో వచ్చిన ఫలితం తర్వాత బీజేపీని ఓడించడానికి విపక్షాలు కూటమి కట్టేందుకు రెడీ అయ్యాయి. 2024 సాధారణ ఎన్నికల నాటికి బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాల కూటమిని పటిష్టం చేయాలన్న లక్షంతో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వరుసగా విపక్ష నేతలను కలుసుకుని చర్చిస్తున్నారు. ఆయన కేసీఆర్ ను కలుస్తానని చెప్పినప్పటికీ ఇప్పటి వరకూ కలవలేదు. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కార్యక్రమానికి నితీష్ కుమార్‌తోపాటు తేజస్వియాదవ్, ఝార్ఖండ్ సిఎం హేమంత్ సొరేన్, నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శరద్ పవార్, తమిళనాడు సిఎం స్టాలిన్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. కానీ కేసీఆర్ కు ఆహ్వానం కూడా అందలేదు. కలుస్తామని..కలిసి పని చేద్దామన్న సంకేతాలను కూడా కేసీఆర్ పంపలేదు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో తెలంగాణ భవన్ లో సమావేశం అయ్యారు. బీజేపీని పల్లెత్తు మాట అన్నట్లుగా ఎవరూ చెప్పలేదు. 70 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని విమర్శించినట్లుగా చెప్పుకొచ్చారు. నాందెడ్‌లో మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలకు శిక్షణా శిబిరం పెట్టి ప్రసంగించారు. అక్కడ అధికారంలో ఉన్న బీజేపీ, షిండే ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట అనలేదు. కానీ కాంగ్రెస్ పార్టీని విమర్శించారు.



70 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని ఇతర రాష్ట్రాలకు వెళ్లి అందర్నీ కలిసిన కేసీఆర్. ఇప్పుడు వారు పిలిచినా స్పందించడం లేదని చెబుతున్నారు. తనతో కలిసి వస్తాయనుకున్న ప్రధాన ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు దూరం జరుగుతుండటంతో ఆయన ఏకాకిగా మారిపోయారు. ఇంకా చెప్పాలంటే ఆయన అలా కావాలని అన్ని పార్టీలకూ దూరమయ్యారు. అసలు జాతీయ అంశాలపై మాట్లాడటం మానేశారు. కేసీఆర్ రాజకీయం భిన్నంగా ఉంటుంది. కొంత కాలం మౌనం తర్వాత కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ సారి ఆయన అలాంటి నిర్ణయాలేమైనా తీసుకుంటారా లేకపోతే.. తెలంగాణ ఎన్నికలయ్యే వరకూ జాతీయ రాజకీయాలను పట్టించుకోకూడదని అనుకుంటున్నారో త్వరలోనే క్లారిటీ వచ్చే చాన్స్ ఉంది.

# భర్త మరణం తట్టుకోలేక మనస్థాపంతో గృహిణి ఆత్మహత్య

**హైదరాబాద్**

అంబర్పేట డిడి కాలనీకి చెందిన సాహితి(29) భర్త మనోజ్ యూఎస్ఏ లో హార్ట్ ఎటాక్ తో చనిపోవడంతో మనోవేదనతో సాహితీ ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కి చీరతో ఉరేసుకొని ఆత్మహత్య పాల్పడింది. సాహితికి సంవత్సరం క్రితమే వనస్థలిపురం కు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి మనోజ్ తో వివాహం కాగా అప్పటి నుండి వారిద్దరూ అమెరికాలోని డల్లాస్ లో నివసించేవారు.

ఈనెల రెండున సాహితీ తన తల్లిదండ్రులను చూడ్డానికి ఇండియాకు రాగా 20వ తేదీన అమెరికాలో భర్త మనోజ్ కు హార్ట్ ఎటాక్ తో హఠాన్మరణం చెందాడు. అమెరికా నుండి 23న వచ్చిన భర్త మనోజ్ మృతదేహానికి బుధవారం వనస్థలిపురంలో అంత్యక్రియలు జరిగిన తర్వాత పుట్టింటికి వచ్చిన సాహితి ముభావంగానే ఉంటూగురువారం ఉదయం తోడుగా ఉన్న చెల్లెలు బయటకు వెళ్లిన పది నిమిషాల్లోనే ఆత్మహత్యకు పాల్పడింది. అంబర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు టీఎస్ పాలిసెట్ -2023 ఫలితాలు విడుదల

**హైదరాబాద్**

నేడు టీఎస్ పాలిసెట్ –2023 ఫలితాలు విడుదల కానున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఎస్‌బీటీఈటీ సెక్రటరీ డాక్టర్ సీ శ్రీనాథ్ వెల్లడించనున్నారు.మే 17వ తేదీన పాలీసెట్ 2023 పరీక్ష నిర్వహించారు. పదో తరగతి ఫైనల్ ఎగ్జామ్స్ రాసిన విద్యార్థులు పాలీసెట్ రాశారు. ఈ సెట్‌లో ఉత్తీర్ణులైనవాళ్లు నేరుగా ఇంజినీరింగ్, నాన్ ? ఇంజినీరింగ్, టెక్నాలజీ సంబంధిత డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందే అవకాశం ఉంది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాల్లో చదువుకునే వీలుంది. అగ్రికల్చర్ డిప్లొమా, సీడ్ టెక్నాలజీ, ఆర్గానిక్ అగ్రికల్చర్ కోర్సులను ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ యూనివర్సిటీలు అందిస్తున్నాయి.మే 17వ తేదీన నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్షకు 92.94 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పాలీసెట్ ప్రవేశ పరీక్షకు 58,520 మంది బాలురు, 47,222 మంది బాలికలు దరఖాస్తు చేసుకున్నారు. 54,700 మంది బాలురు, 43,573 మంది బాలికలు పరీక్షకు హాజరయ్యారు. మొత్తంగా 1,05,742 మంది దరఖాస్తు చేసుకోగా, 98,273 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

# అభివృద్ధికి ఆమడ దూరం ములుగు

**వరంగల్:**

పేరుకు ధనిక రాష్ట్రం. దేశంలోని ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టి అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో అటవీ ప్రాంతమైన ములుగు జిల్లా వెంకటాపురం మండలం సీతారాంపురం అనే గ్రామంలో నీళ్ల కోసం కొన్ని కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కనీసం రవాణా మార్గం కూడా లేకుండా మట్టి రోడ్లలో కాలి బాటలో.. ఆటోలు కూడా వెళ్ళని కటిక అరణ్యంలో బిక్కుబిక్కు అంటూ బతుకుతున్న గిరిజన బిడ్డలను ఏ దేవుడు కరుణిస్తాడో, ఏ దేవుడు రోడ్లు నిర్మిస్తాడో అయోమయంలో గిరిజన బిడ్డలు సతమతమవుతున్నారు. ఈ ప్రాంతమంతా కొన్ని సంవత్సరాల నుండి అభివృద్ధి పనులకు నోచుకోకపోవడం లేదు. నీరు, రోడ్డు సౌకర్యం కనీసం హాస్పిటల్ సౌకర్యం కూడా లేని ఈ ఊరుని చూసి బంగారు తెలంగాణ వచ్చిందనుకుందామా అనే రీతిలో విమర్శించే వారికి సరిగ్గా అద్దం పట్టేలా ఆ గ్రామం ఉంది. ఈ రోజుల్లో కూడా కనీసం నిత్య అవసరాలు, ప్రభుత్వ పథకాలు ఆ గ్రామానికి తెలియవు అని స్థానికులు చెబుతున్నారు. అభివృద్ధి పథంలో నడుస్తున్న ఈ కాలంలో మారుమూల గ్రామాలకు ప్రభుత్వ పథకాలు రావడం లేదా లేక స్థానికంగా ఉంటున్న నాయకులు మండల అధికారుల ధనదాహం ఆ గ్రామాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేస్తున్నారా అనేది హాట్ టాపిక్ గా మారింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా సీతారాంపురం ఏజెన్సీ గ్రామంలో ఆ స్వతంత్ర ఛాయలు కనిపించడం లేదు. ఆ ఊరికి ప్రజలు ఇంకా కాలిబాటనే నడుస్తున్నారు. నీళ్లకోసం వాగులలో చేలిమెల నుంచి తెచ్చుకొని తాగే దుస్థితి ఉంది. అంటే అభివృద్ధి వారికి ఎంత అందుబాటులో ఉందో అర్థమవుతుంది. పల్లెలను అభివృద్ధిపరిచే ప్రభుత్వ పథకాలు ఏమవుతున్నాయి. రవాణా సౌకర్యం లేని ఆ ఊరును అభివృద్ధిపరిచే నాయకులు అధికారులు ఎవరు ఆ మూగ గిరిజన బిడ్డలు నీళ్ల కోసం రోడ్ల కోసం విలవిల్లాడుతుంటే అధికారులకు కనబడటం లేదా వారి ఆర్తనాదాలు వినబడటం లేవా.. రాష్ట్ర ప్రభుత్వం పల్లెలను అభివృద్ధిపరిచే విధంగా తెచ్చిన పథకాలు ఏ కోణాన కనిపించడం లేదు అని గిరిజనులు వాపోతున్నారు. ఓట్లకే గిరిజన దళిత బిడ్డలు పనికొస్తారు ప్రభుత్వ పథకాలకు పనికిరారు అనే విధంగా అభివృద్ధికి నోచుకోని ఆ గ్రామాన్ని చూస్తే అర్థమవుతుంది. ఆయా గ్రామాలలో చదువుకున్న విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా ఉంటే, ఇలాంటి పరిస్థితుల ప్రభావం యువకుల మీద ఎక్కువ పడితే, నవ భారతాన్ని నిర్మించే వారి మేధస్సు అడవి బాట పట్టే పరిస్థితులకు దారితీస్తున్నాయి. యువత నాశనం అవ్వడానికి మౌలిక సదుపాయాలు కూడా ఒక కారణమే అవుతాయన్న వాదన తెరపైకి వచ్చింది. ఇకనైనా అధికారులు ఈ గ్రామం పైన శ్రద్ధ చూపి వారి మొండి వైఖరిని మార్చుకుని, ఆ గ్రామంలో నీటి సౌకర్యం, రోడ్లు నిర్మించే విధంగా వారు బతుకులలో బాటలు వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# హైదరాబాద్ లోనూ శ్రద్ధ తరహా మర్డరే..

**హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరంలో ఓ హత్య జరిగిన తీరు తీవ్రమైన విస్మయం కలిగిస్తోంది. వారం రోజుల క్రితం ఈ హత్య జరగ్గా తాజాగా విస్తుగొలిపే వాస్తవాలు బయటికి వచ్చాయి. కొద్ది రోజుల క్రితం ఓ మహిళ తల భాగం మూసీ నదీ ప్రాంతంలో కనిపించిన సంగతి తెలిసిందే. ఆ కేసులో కూపీ లాగగా తాజా విషయాలు తెలిశాయి. హత్యకు గురైన మహిళను ఎర్రం అనురాధ అనే 55 ఏళ్ల మహిళగా పోలీసులు గుర్తించారు. ఆమె ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్నట్లు తెలుసుకున్నారు. ప్లాస్టిక్ కవర్‌లో మొండెం లేని తల దొరికిన వెంటనే మలక్ పేట పోలీసులు అప్రమత్తమై 8 బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేపట్టారు. తాజాగా నిందితుడు అనురాధ శరీర భాగాలను ముక్కలుగా కోసి ఫ్రిడ్జ్‌లో దాచిన విషయం వెలుగులోకి వచ్చింది.కేసు వివరాలను ఆగ్నేయమండల డీసీపీ రూపేశ్ కుమార్ మలక్ పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. "ఒక ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు, ప్రతి 3 టీంలకు ఒక ఇన్‌స్పెక్టర్, ఇద్దరు ఏసీపీలు దర్యాప్తులో పాల్గొని కేసు మిస్టరీని ఛేదించారు. తొలుత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 750 పోలీస్ స్టేషన్లలో నమోదైన మిస్సింగ్ కేసులపై దృష్టి పెట్టాం. కానీ, ఎక్కడా ఎలాంటి కేసు నమోదు కాలేదు. మొండంలేని తల దొరికినప్పటికి వారం రోజుల ముందు నుంచి కొన్ని వందల గంటల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించాం. ఈ క్రమంలో తల దొరికిన ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతూ ఓ వ్యక్తి కనిపించాడు.ఆ వ్యక్తిని చంద్రమౌళి అని గుర్తించాం. అతని అడ్రస్ కనుక్కొని ఇంటికి వెళ్లి దర్యాప్తు చేయగా, ఇంట్లో మహిళ చేతులు, కాళ్లు, ఇతర అవయవాలు దొరికాయి. చంద్రమౌళిని అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసినట్టు అంగీకరించాడు. వాసన రాకుండా మృతురాలి శరీర భాగాలపై హంతకుడు కెమికల్స్, స్ప్రేలు వాడాడు. వాటన్నింటిని ఈ రోజు సీజ్ చేసి ఉస్మానియా ఆసుపత్రికి తరలించాం" అని పోలీసులు తెలిపారు.అనురాధ తలను మూసీ నదిలో పడేయగా మిగతా శరీరాన్ని కూరగాయలు కోసినట్లుగా ముక్కలుగా నరికి, శరీర భాగాల ముక్కలను కవర్లో చుట్టి ఇంట్లోని ఫ్రిజ్ లో నిందితుడు దాచాడు. ప్లాస్టిక్ కవర్లలో దాచిన శరీరం భాగాల ముక్కలను సిటీలోని కొన్ని నిర్మానుష్య ప్రాంతాల్లో పడేసినట్లుగా పోలీసులు చెబుతున్నారు. పదేళ్ల క్రితం హంతకుడి తండ్రికి ఆమె పనిచేసే ఆస్పత్రిలో సర్జరీ జరిగింది. అప్పటి నుంచి వీరిద్దరికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం వల్లనే చైతన్యపురిలోని నిందితుడి ఇంట్లోనే గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక పోర్షన్‌ను నర్సుకు అద్దెకు ఇచ్చాడు. ఆమె దాదాపు రెండేళ్లుగా అక్కడే నివసిస్తుండగా, ఆమె నుంచి చంద్రమౌళి దాదాపు రూ.7 లక్షలు అప్పుగా తీసుకున్నాడు.ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో చంద్రమౌళి నష్టపోయి అప్పుల పాలయ్యాడు. ఈక్రమంలో, తరచూ ఆమె డబ్బులివ్వాలని పట్టుబట్టడంతో అనురాధను హత్య చేయాలని ప్లాన్ వేశాడు. మే 12న మధ్యాహ్నం ఆమెతో గొడవపడి చంపేశాడు. తర్వాత శరీర భాగాలను కత్తి, టైల్స్ కట్టర్‌తో ముక్కలు చేశాడు. శరీరం నుంచి తలను వేరు చేసి ఆటోలో తీసుకొచ్చి మలక్ పేట మూసీ పరివాహక ప్రాంతంలో పడేశాడు. మిగిలిన భాగాలను బకెట్‌లో, కాళ్లను ఫ్రిజ్‌లో దాచాడు" అని పోలీసులు తెలిపారు. సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు.. అన్ని ఆధారాలను సేకరిస్తున్నారు. అప్పు ఇచ్చినందుకు అనురాధను చంపేయడంతో పాటు అమానవీయ రీతిలో ముక్కలు చేసి ఫ్రిజ్ లో దాచటం అనేది హైదరాబాద్‌లో సంచలనంగా మారింది.

# గ్రేటర్ లో వార్డు ఆఫీసుల ఏర్పాటు

**హైదరాబాద్**

మంత్రి కేటీఆర్ సూచనల మేరకు జిహెచ్ఎంసి వ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుండి వార్డు పరిపాలన చేపట్టేందుకు జిహెచ్ఎంసి సన్నాహాలు చేసింది. వార్డు ఆఫీస్ ఏర్పాటు పై వార్డు అడ్మినిస్ట్రేటివ్ అధికారులు డి. సి , జోనల్ కమిషనర్ లతో జి హెచ్ ఎం సి ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గురువారం ప్రారంభించారు. కమిషనర్ లోకేష్ కుమార్, జలమండలి ఏం డి దానకిషోర్, జి హెచ్ ఎం సి హెచ్ ఓ డి లు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

గద్వాల్ విజయ లక్ష్మి మాట్లడుతూ గ్రేటర్ హైదరాబాద్ లో సమస్యల సత్వర పరిష్కారానికి, పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా 150 వార్డు ఆఫీస్ ల ఏర్పాటు చేస్తున్నాం. ఒక్కో వార్డు ఆఫీస్ లో 10 మంది అధికారుల బృందంతో వార్డు పాలన వ్యవస్థ వుంటుంది. నగర పౌరులకు అతి సమీపంలో వార్డు ఆఫీస్ లను ఏర్పాటు చేసి అందులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, వార్డు ఎంటమాలజిస్ట్, వార్డు ఇంజనీర్, వార్డు టౌన్ ప్లానర్, వార్డు కమ్యునిటీ ఆర్గనైజర్, వార్డు శానిటరీ జవాన్, వార్డు అర్బన్ బయోడైవర్సిటీ సూపర్వైజర్, వార్డు కంప్యూటర్ ఆపరేటర్, వార్డు రిసెప్షనిస్ట్, జలమండలి అధికారులు, టి.ఎస్.ఎస్. పి.డి.సి.ఎల్ అధికారులు వుంటారు. ఈ నెల 25, 26 తేదీలలో వార్డు ఆఫీస్ లను సకల సదుపాయాలతో సిద్ధం చేస్తున్నాం. ఈ నెల 31న వార్డు కార్యాలయాన్ని ప్రారంభించి జూన్ 2వ తేదీ నుండి నగర పౌరులకు వార్డు సేవలను అందించనున్నారు. ఇందులో భాగంగా జిహెచ్ఎంసి "మైజిహెచ్ఎంసి" యాప్ ద్వారా పౌర సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి పౌరుల నుండి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడానికి వార్డు ఆఫీస్ లు పనిచేయనున్నాయని అన్నారు..

# దేవాలయాల దగ్గర బీ ఆర్ ఎస్ దాదాగిరి సహించం

## విశ్వహిందూ పరిషత్

**అచ్చంపేట**

దేవాలయాల దగ్గర రాజకీయాలు చేయడం మానుకోవాలని.. దేవాలయాలు పవిత్ర పుణ్యక్షేత్రాలు అనే విషయం భారత రాష్ట్ర సమితి తెలుసుకోవాలని విశ్వహిందూ పరిషత్ హితవు పలుకుతోంది. ఉమ్మడి పాలమూరు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బాణాల గ్రామంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గారిని కూడా దేవాలయ కమిటీ ఆహ్వానించింది. అయితే ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు స్థాయి మరిచి, విచక్షణ కోల్పోయి వ్యవహరించడాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా తప్పుపడుతోంది.

శ్రీ వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించాల్సిన ఎమ్మెల్యే.. రాజకీయాలు చేయడం ప్రారంభించారు. కెసిఆర్ గొప్పతనం.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూనే.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిపై విమర్శలు గుప్పించడం ప్రారంభించారు. దీంతో దేవాలయాల దగ్గర రాజకీయాలు వద్దని స్థానికులు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. అయినా వినని ఎమ్మెల్యే మరింత రెచ్చిపోయారు. దీంతో అదే గ్రామానికి చెందిన బిజెపి యూత్ వింగ్ భారతీయ జనతా యువమోర్చా జాతీయ కార్యదర్శి డా" సోలంకి శ్రీనివాస్ ఎమ్మెల్యే బాలరాజును అడ్డుకున్నారు. దేవాలయాల దగ్గర రాజకీయాలు వద్దండి అని మర్యాదగా మాట్లాడారు. దీంతో మరింత రెచ్చిపోయిన ఎమ్మెల్యే.. "ఎవడు ఏం పీకుతాడు.. నేను ఇలాగే మాట్లాడుతా. నువ్వు ఎవడు" అంటూ బూతు పురాణం అందుకున్నాడు. అంతటితో ఆగకుండా పోలీసులను సోలంకి శ్రీనివాస్ పై ఉసిగొల్పాడు. "వాన్ని జీప్ లో వేయండిరా" అంటూ హుకుం జారీ చేశాడు. "బిడ్డ.. నీ అంతు చూస్తా" అంటూ ఊగిపోయాడు" దీంతో గ్రామస్తులు మొత్తం ఎమ్మెల్యే పై తిరుగబడ్డారు. చేసేది లేక పోలీసులు సద్దుమణిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు. పైగా అక్రమ కేసులు బలాయించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు పోలీసులు. ఇది దుర్మార్గమైన చర్య. హిందూ దేవుళ్ళ దగ్గర రాజకీయాలు చేయడం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని.. ఆ విధానం మానుకోవాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది.

రూపాయి రూపాయి చందా వేసుకొని గుడి నిర్మాణం చేసుకుంటే.. హిందూ దేవుళ్లను విశ్వసించని భారత రాష్ట్ర సమితి.. దేవుళ్లను అపవిత్రం చేసే ప్రయత్నం చేస్తోందని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మజిలీస్ పార్టీ మెప్పుకోసం హిందూ దేవుళ్లను.. హిందూ మందిరాలను అపవిత్రం చేయాలని చూస్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించింది. మందిర నిర్మాణ కర్తలు.. స్థానిక ప్రజలతోపాటు సోలంకి శ్రీనివాస్ కు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు క్షమాపణ చెప్పాలని విశ్వహిందూ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు. మేరకు గురువారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి, పండరినాథ్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ప్రకటన విడుదల చేశారు.

దేవాలయాల దగ్గర దాదాగిరి మానుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. పోలీసులు ఎమ్మెల్యే జీతగాళ్లు కాదని, రక్షకబటులు అనే విషయం తెలుసుకొని మసులుకోవాలని పేర్కొన్నారు. హిందూ దేవుళ్ళ పై దౌర్జన్యం చేస్తే, అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని విశ్వహిందూ పరిషత్ నేతలు హెచ్చరించారు.

# మహిళలకు ఆత్మీయ స్వాగతం

**- మహానాడు హాజరు కావాలని బొట్టుపెట్టి ఆహ్వానం పలికిన తెలుగు మహిళలు**

**రాజమహేంద్రవరం**

ఈ నెల 27, 28 తేదీల్లో జాతీయ రహదారిని ఆనుకుని వేమగిరి సమీపంలోని రత్నా ప్లాస్టిక్ కంపెనీ పక్కన ఉన్న మైదానంలో జరగబోయే తెలుగుదేశం పార్టీ పెద్ద పండుగ మహానాడు సంబంధించి తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాలు, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్ పిలుపు మేరకు స్థానిక తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ టీడీపీ కార్యాలయం దగ్గర నుంచి స్థానిక మహిళలకు బొట్టు పెట్టి మహానాడు కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానం పలికారు. ఇంటింటికీ తిరిగి ప్రతి మహిళలకు నుదిటిన బొట్టు పెట్టి సాదరణంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ దఫా మహానాడు కనీవినీ ఎరుగని రీతిలో చరిత్రలో నిలిచిపోయే విధంగా జరుగుతుందన్నారు. నగర పరిధిలో ఉన్న 42 డివిజన్లలోని ప్రతి మహిళను కలిసి బొట్టు పెట్టి మహానాడుకు హాజరుకావాలని ఆహ్వానం పలుకుతున్నామన్నారు. నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ మాట్లాడుతూ తమ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న మహానాడుకు అత్యంత ప్రాధాన్యత సంచరించుకోనుందన్నారు. లక్షలాదిగా హాజరై మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అంగన్ వాడీ కమిటీ అధికార ప్రతినిధి కప్పల వెలుగు కుమారి మాట్లాడుతూ రాష్ట్రానికి దశ... దిశ నిర్దేశించిన నాయకులు రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారంటే అది కేవలం గతంలో ఎన్టీ రామారావు కాగా... ఇప్పుడు చంద్రబాబు నాయుడని అన్నారు. ఎన్టీఆర్ వారిని స్మరించుకుంటూ మహానాడు కార్యక్రమాన్ని రాజమహేంద్రవరంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ద్వారా పార్వతి సుందరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తురకల నిర్మల, రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ ఉపాధ్యక్షురాలు కాకర్ల సుజనా చౌదరి, కార్యనిర్వాహక కార్యదర్శి మీసాల నాగమణి, నిడదవోలు మహిళ కమిటీ అధ్యక్షురాలు నందూరి పుష్పావతి, తెలుగు మహిళలు దొంగ నాగమణి, బర్ల గిరిజ, కానేటి కృపామణి, తుల్లి పద్మ, కర్ణం లక్ష్మి నాయుడు, బోణం ఈశ్వరి, పాడి లలిత, వెంకటలక్ష్మి, కల్పన, మోతా నాగలక్ష్మి, కంటిపూడి రాజేంద్రప్రసాద్ ప్రసాద్, మిస్కా జోగినాయుడు, చొప్పర్ల భద్రం, మేరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్లూ రాష్ట్రపతి మాదిరిగానే రాజకీయేతర వ్యక్తులే కదా!

## గవర్నర్ తమిళి సై సంచలన వ్యాఖ్యలు

**చెన్నై:**

నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవ వివాదం సుప్రీంకోర్టుకి చేరింది. కొత్త పార్లమెంటు భవనాన్ని రాష్ట్రపతి ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో న్యాయవాది ఇఖజయ సుకిన్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్ ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది.ఈ నేపథ్యంలో తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు భవన ప్రారంభోత్సవాన్ని తెలంగాణ నూతన సచివాలయ అంశంతో ముడిపెడుతూ ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆమె చెన్నైలో మాట్లాడారు.తెలంగాణ రాజధాని హైదరాబాద్ లోనూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త సచివాలయాన్ని కట్టిందని.. దాని ప్రారంభోత్సవానికి కనీసం తనకు ఆహ్వానం కూడా అందలేదని తమిళి సై సౌందర రాజన్ గుర్తు చేశారు. కొత్త పార్లమెంటును రాష్ట్రపతి ప్రారంభించాలని విపక్షాలు కోరుతున్నాయని.. అయితే రాష్ట్రపతికి



రాజకీయాలతో సంబంధం ఉండదనే అంశాన్ని గుర్తించాలని తమిళి సై కోరారు."తెలంగాణ సచివాలయాన్ని అద్భుతంగా కట్టారు. సచివాలయ ప్రారంభోత్సవానికి కనీసం నన్ను ఆహ్వానించలేదు. నాకు కనీసం ఆహ్వాన పత్రిక కూడా అందించలేదు. కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవ అంశం ప్రస్తుతం వివాదాస్పదం అవుతోంది. రాష్ట్రపతే ప్రారంభించాలంటూ ప్రతిపక్షాలు కోరుతున్నాయి. అయితే రాష్ట్రపతికి రాజకీయాలతో సంబంధం లేదని అంటున్నారు. మరి గవర్నర్లూ రాష్ట్రపతి మాదిరిగానే రాజకీయేతర వ్యక్తులే కదా!" అని తమిళి సై వ్యాఖ్యానించారు.మే 28న జరగనున్న కొత్త పార్లమెంట్ ప్రారంభోత్సవంపై వివాదాలు ముసురుకున్న సంగతి తెలిసిందే. ఈ భవనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. అయితే కొత్త పార్లమెంటు భవనాన్ని ప్రారంభించే అవకాశం రాష్ట్రపతికి ఇవ్వాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి. ఇందుకు కేంద్రం నిరాకరించడంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకాబోమని 19 పార్టీలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. మరోవైపు ప్రారంభోత్సవానికి తాము హాజరవుతామని బీజేపీతో సహా దాని మిత్ర పక్షాలు అయిన 14 పార్టీలు ప్రకటనలో తెలిపాయి.ఈ నేపథ్యంలో తమిళి సై వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. తెలంగాణలో గవర్నర్ కు కేసీఆర్ ప్రభుత్వానికి ఉప్పునిప్పులా పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. గవర్నర్ పర్యటనలకు హెలికాప్టర్ ను ఏర్పాటు చేయకపోవడం శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ఆహ్వానించకపోవడం గవర్నర్ రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటిస్తే ప్రొటోకాల్ మర్యాదలను చేయకపోవడం అధికారులెవరూ కూడా ఆమెకు స్వాగతం పలకకపోవడం వంటివి జరుగుతున్న సంగతి తెలిసిందే.

# రెండు రోజుల్లో ఎంసెట్ కౌన్సెలింగ్

**హైదరాబాద్ :**

తెలంగాణ ఎంసెట్-2023 ఫలితాలు గురువారం మంత్రి సబితా ఇంద్రా రెడ్డి విడుదల చేశారు. ఇంజనీరింగ్‌లో 80 శాతం.. అగ్రికల్చర్‌లో 86 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో స్థానిక కోటా కింద రాష్ట్ర అభ్యర్థులకు 85 శాతం కోటా ఉవ్వనున్నారు. మిగిలిన 15 శాతం సీట్లను ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయించనునున్నారు. ఇంటర్ వెయిటేజీ రద్దు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎంసెట్లో వచ్చిన ర్యాంకు ఆధారంగానే అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు ఇప్పటికే స్పష్టం చేసింది. దీంతో ఎంసెట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగానే సీట్లు కేటాయించనున్నారు. అంటే.. ర్యాంకు, కోర్సు, అందుబాటులో ఉన్న సీట్లు ఆధారంగా ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అడ్మిషన్లు ఉంటాయన్నమాట.ఇక ఎంసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ కూడా త్వరలో ప్రారంభంకానుంది. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను మరో ఒకటి, రెండు రోజుల్లో విడుదల చేయనున్నారు. కాగా మే 10 నుంచి 14 వరకు నిర్వహించిన ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన ఫలితాలు ఈ రోజు విడుదలయ్యాయి. ఎటువంటి లీకులకు తావులేకుండా ఎంతో పకడ్బందీగా ఈ సారి పరీక్షలు నిర్వహించారు. ఈ ఏడాది ఫలితాల్లో ఏపీ విద్యార్థులు సత్తా చాటారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, మెడికల్ విభాగాల్లోని టాప్ ఐదు ర్యాంకుల్లో నలుగురు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులే కావడం గమనార్హం.

# విశ్వభారతి ముందు వైసీపీ ఆందోళన

**కర్నూలు,:**

కర్నూలులోని విశ్వభారతి ఆస్పత్రి ముందు వైసీపీ శ్రేణుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. వినూత్న రీతిలో వైసీపీ కార్యకర్తలు నిరసనలు చేపడుతున్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి తల్లి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఆయనకు మరికొంత సమయం ఇవ్వాలని కోరుతున్నారు. సీబీఐ అధికారులు మానవతా దృక్పథంలో ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కర్నూలు మేయర్ రామయ్య సహా ఇతర కార్యకర్తలు, నాయకులు నిరసనల్లో పాల్గొన్నారు. 'వి రెస్పెక్ట్ సీబీఐ.. అండర్ మదర్ హెల్త్ గ్రౌండ్స్ వి నీడ్ సమ్ టైం.. వీ రెస్పెక్ట్ సీబీఐ.. వీ కోఆపరేట్ విత్ సీబీఐ(మేం సీబీఐని గౌరవిస్తాం. తల్లి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరికొంత సమయం ఇవ్వాలి. మేం సీబీఐని గౌరవిస్తున్నాం.. వారికి పూర్తిగా సహకరిస్తాం)' అని రాసి ఉన్న ప్లకార్డులతో నిరసనలు కొనసాగిస్తున్నారు. అవినాష్ రెడ్డి తల్లి శ్రీలక్ష్మి ఆరోగ్యం ఆందోళనగానే ఉందని కర్నూలు విశ్వభారతి ఆస్పత్రి డాక్టర్లు తెలిపారు. సుమారు వారం రోజులుగా అదే ఆస్పత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించిన ఇబ్బందులకు గాను ఆమెకు చికిత్స చేస్తున్నారు. అవినాష్ రెడ్డి సీబీఐ విచారణకు హాజరుకావాల్సి ఉన్నా, తల్లితో ఆరోగ్య పరిస్థితి కారణంగా ఆస్పత్రిలోనే ఉంటున్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ అవినాష్ రెడ్డిని విచారించేందుకు సీబీఐ పలుమార్లు నోటీసులు పంపింది. అయితే వివిధ కారణాలను చూపుతూ ఎంపీ సీబీఐ విచారణకు వెళ్లలేదు. తన తల్లి ఆరోగ్యం బాగోలేదని ఆస్పత్రిలో ఉందని చెబుతూ విచారణకు హాజరు కాలేనని సీబీఐకి లేఖ రాశారు. అవినాష్ రెడ్డి తల్లి శ్రీలక్ష్మి హార్ట్ అటాక్ కు గురయ్యారు. యాంజియోగ్రామ్ చేశాక.. ఆమె డబుల్ నాళాల వ్యాధితో బాధపడుతున్నట్లు తేలింది. అయితే ఎంపీ అవినాష్ తన తల్లి వద్దే ఆస్పత్రిలో ఉంటూ ఆమె యోగక్షేమాలు చూసుకుంటున్నారు. ఈ సమయంలో సీబీఐ విచారణకు హాజరు కాలేనని చెబుతూ సీబీఐకి లేఖ రాశారు.వైఎస్ వివేకా హత్య కేసులో ముందస్తు బెయిలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్ విషయంలో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

# సత్యేంద్ర జైన్ ఆరోగ్యం విషమం

**న్యూఢిల్లీ :**

మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయి.. తీహార్ జైల్లో ఉన్నా ఢిల్లీ మాజీ మంత్రి సత్యేంద్రజైన్ ఆరోగ్యం క్షీణించింది. గురువారం ఉదయం బాత్‌రూమ్‌లో జారిపడడంతో సత్యేందర్ జైన్ కు తీవ్రగాయాలయ్యాయి. దీంతో అధికారులు.. ఆయన్ను హుటాహుటిన ఢిల్లీ ఒఔఏఖ ఆస్పత్రికి తరలించారు. మనీలాండరింగ్ కేసులో సత్యేంద్రజైన్‌ను ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది నుంచి ఆయన జైల్లో ఉన్నారు. ఆస్పత్రిలో సత్యేంద్రజైన్ ఆక్సిజన్ సపోర్ట్‌పై ఉన్నారని ఆప్ నేతలు వెల్లడించారు.బాత్‌రూమ్‌లో స్పృహతప్పి పడిపోయిన సత్యేందర్ జైన్ ను మొదట.. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ను ఢిల్లీ నగరంలోని ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆక్సిజన్ సపోర్ట్‌పై ఉన్నారని.. ఆయనకు చికిత్స కొనసాగుతుందని జైలు అధికారిక వర్గాలు వెల్లడించాయి.కాగా.. సత్యేందర్ జైన్ ఆరోగ్యంపై ఆమ్ ఆద్మీ పార్టీ కీలక ప్రకటన చేసింది. బాత్‌రూమ్‌లో కళ్లు తిరగడంతో ఆయన కిందపడిపోయారని, గతంలో కూడా బాత్‌రూమ్‌లో పడిపోవడంతో వెన్నెముకకు తీవ్ర గాయమైందని తెలిపింది. అయితే, గత సోమవారం జైన్ అస్వస్థతకు గురవ్వడంతో ఆయన్ను జైలు అధికారులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ సమయంలో ఆయన బక్కచిక్కి పోయి చాలా నీరసంగా కన్పించారు.

# త్వరలో బిచ్చగాడు 3

నకిలీ, డాక్టర్ సలీమ్, బిచ్చగాడు తదితర సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించాడు విజయ్ ఆంటోని. ముఖ్యంగా బిచ్చగాడు సినిమా ఆయనకు ఎంతో అభిమానులను తెచ్చిపెట్టింది. అయితే ఈ మూవీ తర్వాత వరుసగా ప్లాపులు ఎదుర్కొన్నాడు విజయ్. కథల ఎంపికలో వైవిధ్యమున్నా సక్సెస్ మాత్రం దొరకలేదు. అయితే ఎట్టకేలకు చాలా ఏళ్ల తర్వాత హిట్‌ను అందుకున్నాడీ ట్యాలెంటెడ్ హీరో. తనకు బ్రేక్ ఇచ్చిన బిచ్చగాడు సీక్వెల్‌తోనే మళ్లీ సక్సెస్ ట్రాక్ అందుకున్నాడు. మే 16న ప్రేక్షకుల ముందుకు వచ్చిన బిచ్చగాడు సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతోంది. తమిళంలో కంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ మూవీకి ఎక్కువగా కలెక్షన్లు వస్తున్నాయి. ఇప్పటివరకు బాక్సాఫీస్ దగ్గర రూ. 6.93 కోట్ల షేర్ (రూ. 12.20 కోట్ల గ్రాస్) వసూళ్లను రాబట్టినట్లు ట్రేడ్ నిపుణులు తెలిపారు. కాగా ఇప్పటికే బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకున్న బిచ్చగాడు సినిమా బయ్యర్స్‌కు లాభాల పంట పండిస్తోంది. కాగా హీరోగా, డైరెక్టర్?గా, నిర్మాతగా, మ్యూజిక్ డైరెక్టర్?గా 'బిచ్చగాడు 2' సినిమాను తన భుజస్కంధాలపై మోశారు. షూటింగ్ సమయంలో తీవ్రంగా గాయపడి కోలుకున్నారు. అయితే తన కష్టానికి ఇప్పుడు తగిన ప్రతిఫలం దక్కింది. సినిమా అంచనాలకు మించి సక్సెస్ కావడంతో సంతోషంలో మునిగితేలుతున్నారు విజయ్. ఇందులో భాగంగా బుధవారం తిరుమల,



తిరుపతిలో సందడి చేశారాయన. తిరుపతి కపిలతీర్థంలోని రోడ్డులో ఉన్న యాచకులను కలిశారు విజయ్ ఆంటోని. వారికి 'యాంటీ బికిలీ' పేరిట స్పెషల్ కిట్లను హీరో అందజేశారు. ఇందులో భాగంగా దుప్పటి, చెప్పులు, అద్దం, సబ్బు, నూనె బాటిల్, దువ్వెన, విసనకర్ర ఉన్న కిట్స్?ను యాచకులకు అందజేశారు. అంతేకాదు వారితో కాసేపు గడిపారు. వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన విజయ్ 'బిచ్చగాడు 2 సక్సెస్?తో తాను చాలా సంతోషంగా ఉన్నానన్నాడు. 'ఈ విజయాన్ని నేను ఊహించలేదు. తమిళంలో కంటే తెలుగు ఆడియెన్స్ నా సినిమాను గొప్పగా ఆదరిస్తున్నారు. బిచ్చగాడు 3 స్టోరీ విషయంలో ఇంకా ఏమీ ఆలోచించలేదు. 2,3 నెలల్లో దీనిని ఫైనలజ్ చేస్తా' అని చెప్పుకొచ్చారు విజయ్

# 'జపాన్' దీపావళికి రిలీజ్



వరుస హిట్లతో దూసుకుపోతున్న హీరో కార్తీ ప్రస్తుతం జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వంలో అవుట్ అండ్ అవుట్ అడ్వెంచరస్ థ్రిల్లర్ జపాన్ చేస్తున్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం కార్తీ 25వ చిత్రం.

కార్తీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సినిమాలోని అతని పాత్ర ఇంట్రో గ్లింప్స్ ని విడుదల చేశారు. కార్తీని జపాన్‌గా పరిచయమయ్యారు. ఇందులో ఓ పెక్యులర్ పాత్రలో నటిస్తున్నారు. అతని గురించి వేర్వేరు వ్యక్తులకు విభిన్న అభిప్రాయాలను వుంటాయి. ముగ్గురు డిఫరెంట్ వ్యక్తులకు అతను హీరో, కమెడియన్, విలన్.

కార్తీ గ్లింప్స్‌లో గిరజాల జుట్టుతో డిఫరెంట్ లుక్‌లో హిలేరియస్ గా కనిపించారు. గ్లింప్స్ భోరసా ఇస్తున్నట్లు జపాన్ అడ్వెంచర్ రైడ్‌ను అందించబోతోంది. మేకర్స్ అనౌన్స్ చేసినట్లుగా జపాన్ ఈ సంవత్సరం దీపావళికి విడుదల కానుందితొలిసారిగా కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ నటిస్తోంది. సునీల్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రముఖ సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ తొలిసారిగా నటిస్తున్నారు.జివి ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్.. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ప్రొడక్షన్ డిజైనర్ (కమ్మరసంభవం) వినేష్ బంగ్లాన్ జపాన్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు.రాజుమురుగన్ – కార్తీ – డ్రీమ్ వారియర్ పిక్చర్స్ త్రయం ఇప్పటికే అంచనాలను పెంచడంతో ప్రేక్షకులలో తగినంత బజ్ క్రియేట్ చేశాయి. గ్లింప్స్ క్యూరియాసిటీని పెంచింది.

తారాగణం: కార్తి, అను ఇమ్మాన్యుయేల్, సునీల్, విజయ్ మిల్టన

# పర్‌ఫెక్ట్ స్పై థ్రిల్లర్ మూవీ 'గ్రే'. మే26న విడుదల



అరవింద్ కృష్ణ, అలీ రెజా, ప్రతాప్ పోతన్, ఊర్వశీరాయ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'గ్రే'. ద స్పై హూ లవ్డ్ మి అనేది ట్యాగ్‌లైన్. రాజ్ మదిరాజు దర్శకత్వం వహించారు. అద్వితీయ మూవీస్ ప్రై.లి పతాకంపై ప్రొడక్షన్ నెం.1గా కిరణ్ కాళ్లకూరి నిర్మించారు. పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌కు ఎంపికైన ఈ మూవీ మే 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో.. చిత్ర దర్శకుడు రాజ్ మదిరాజు మాట్లాడుతూ – "కొన్నేళ్ల క్రితం మనదేశంలో రెండేళ్ల వ్యవధిలో దాదాపు 12మంది న్యూక్లియర్ సైంటిస్టులు కనపడకుండా పోయారు. ఇలా గతంలో కూడా చాలా సార్లు జరిగింది. వీటన్నింటికి కారణం ఏంటంటే..ఫారెన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సిస్ వారు చాలా జాగ్రత్తగా వలపన్ని చేసిన ఆపరేషన్స్. అందులోనుండి పుట్టిన ఐడియానే గ్రే మూవీ. దాదాపు 40 ఏళ్ల తర్వాత బ్లాక్ అండ్ వైట్‌లో వస్తున్న చిత్రమిది. దానికోసం అన్ని అంశాలను రీసెర్చ్ చేయడం జరిగింది. ప్రతి ఆలోచన వెనుక మన ఆలోచనలకు కూడా అందని కొన్ని వింతైన ఎక్స్‌ప్రెషన్స్ ఉంటాయి. అదే ఈ స్పై డ్రామా. ఈ చిత్రాన్ని పీవీఆర్ పిక్చర్స్ వారు రిలీజ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. మే 26న రిలీజవుతున్న గ్రే సినిమాని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను" అన్నారు.

హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ – "రాజ్ గారు చాలా రీసెర్చ్ చేసి గ్రే సినిమా రూపొందించారు. యాక్టర్స్ అందరికీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చి నటింపజేశారు. అలీతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. ఊర్వశీకి మంచి భవిష్యత్ ఉంటుంది. ప్రతాప్ గారితో నటించడం అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్. ప్రస్తుతం తెలుగు ప్రేక్షకులు ఇలాంటి సినిమాల కోసమే ఎదురుచూస్తున్నారు. గ్రే సినిమా మీ అందరి అంచనాలను అందుకోవాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నిర్మాత కిరణ్ కాళ్లకూరి మాట్లాడుతూ – ""గ్రే' ఒక పర్‌ఫెక్ట్ స్పై మూవీ..మంచి క్యాస్టింగ్ కుదిరింది. సినిమాని ఇంత బాగా తీసిన రాజ్ మదిరాజుగారికి, ఆయనకి పూర్తి సహకారం అందించిన మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మహేశ్ చదలవాడ గారికి థ్యాంక్స్. వీలైనంత ఎక్కువ మంది కొత్త ఆర్టిస్టులు, టెక్నీషియన్స్‌ని వెండితెరకు పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో అద్వితీయ మూవీస్ బ్యానర్‌ని స్థాపించడం జరిగింది. ప్రస్తుతం మా బేనర్‌లో మూడు సినిమాలు తెరకెక్కుతున్నాయి" అన్నారు.

నటీనటులుప్రతాప్ పోతన్, అరవింద్ కృష్ణ, అలీ రెజా, ఊర్వశీరాయ్, రాజ్ మదిరాజు, షాని సాల్మోన్, నజియా,

# మెగా పిక్చర్స్' బ్యానర్‌పై యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తోన్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్



ఆస్కార్ విన్నింగ్ మూవీతో వరల్డ్ వైడ్ పాపులారిటీ దక్కించుకున్నారు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్. ఆయన యువీ క్రియేషన్స్‌లోని తన స్నేహితుడు విక్రమ్ రెడ్డితో చేతులు కలిపారు. కొత్త కాన్సెప్ట్ చిత్రాలను, యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వీరిద్దరూ 'వి మెగా పిక్చర్స్' బ్యానర్‌ను ప్రారంభించారు. పాన్ ఇండియా ప్రేక్షకులు మెచ్చేలా విలక్షణమైన చిత్రాలను ఈ సంస్థ రూపొందించనుంది. అదే సమయంలో యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వేదికగా మారుతుంది.

నిర్మాణ సంస్థ 'వి మెగా పిక్చర్స్' బ్యానర్‌లో విలక్షణమైన కథాంశాలతో పాటు తిరుగులేని వినోదాన్ని ప్రేక్షకులకు అందిచంటానికి సిద్ధంగా ఉంది. సినీ నిర్మాణంలో అసాధారణమైన ఆసక్తి తో పాటు ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని అందించాలనే ఆలోచన ఉన్న టీమ్ ఆధ్వర్యంలో ఈ నిర్మాణ సంస్థ ముందుకు సాగనుంది. సినీ పరిశ్రమలో ఎవరూ గుర్తించని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే దానికి కట్టుబడి ఉంది.

ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ "మా 'వి మెగా పిక్చర్స్' బ్యానర్ విలక్షణమైన ఆలోచనలను ఆవిష్కరిస్తూ సరికొత్త, వైవిధ్యమైన వాతావరణాన్ని పెంపొందించటానికి సిద్ధంగా ఉన్నాం. సృజనాత్మకతతో సినిమా సరిహద్దులను చెరిపేస్తాం. ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో అభివృద్ధి చెందుతోన్న టాలెంట్‌ని ఇండస్ట్రీకి పరిచయం చేసి ఓ సరికొత్త ప్రభావాన్ని చూపించటమే లక్ష్యంగా పెట్టుకున్నాం" అన్నారు.

యువీ క్రియేషన్స్ విక్రమ్ మాట్లాడుతూ "ఈ సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించటం అనేది మాలో తెలియని ఆనందాన్ని కలిగిస్తోంది. ఎంతో ప్రతిభ ఉన్న నటీనటులు, రచయితలు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో కలిసి "వి మెగా పిక్చర్స్" పని చేయనుంది. వెండితెరపై చూపించబోయే స్టోరీ టెల్లింగ్‌లో ఓ కొత్త ఒరవడిని తీసుకు రావాలనుకుంటున్నాం. దీని వల్ల సినీ ఇండస్ట్రీ హద్దులు చెరిపేయటమే మా లక్ష్యం" అన్నారు.




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950